# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 23-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 11 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఇతడే టీమిండియా రైజింగ్ స్టార్

ఇటీవల వైట్ బాల్ క్రికెట్లో టీమిండియా నుంచి బలంగా వినిపిస్తున్న పేరు అభిషేక్ శర్మ. తొలి బంతి నుంచే బాదుడు, బౌలర్ ఎవరన్నది లెక్కజేయకపోవడం, కౌంటర్ అటాక్ చేసే లక్షణం... అభిషేక్ శర్మను ప్రత్యేకంగా నిలుపుతున్నాయి. ఇటీవల కాలంలో అతడి బ్యాట్ నుంచి పరుగులు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా, దుబాయ్ లో అభిషేక్ శర్మను పాకిస్థాన్ పేస్ దిగ్గజం షోయబ్ అక్తర్ కలిశాడు

### రాహుల్ గాంధీ ఆశయం మేరకే...

బీసీ కులగణన ఒక సాహసోపేత నిర్ణయమని, రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్ర కులగణన చేపట్టామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కులగణన చేపట్టడం ద్వారా తమ ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందని అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్తులో

## తెలంగాణలో కొలువుల జాతర..





హైదరాబాద్, ఫిబ్రవరి 22: రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం () నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

## అంజనీ కుమార్, అభిలాష బిస్తను రిలీవ్ చేసిన తెలంగాణ

**- జీవో జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతికుమారి**
**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ రిలీవ్‌పై ఈసీకి ప్రభుత్వం లేఖ**

ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష బిస్తను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో బాధ్యతలు చేపట్టేందుకు వీలుగా వారిని వెంటనే రిలీవ్ చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవోలో పేర్కొన్నారు. అలాగే, కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి రిలీవ్‌పై ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం లేఖ రాసిందికరీంనగర్‌లో ఈ నెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నందున అభిషేక్ మహంతి విషయంలో నిర్ణయం తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాశారు.అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాలని కేంద్ర హోంశాఖ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర విభజన అనంతరం డీవోపీటీ రెండు తెలుగు రాష్ట్రాలకు అఖిల భారత సర్వీసు అధికారులను కేటాయించింది. దీనిపై కొందరు అధికారులు క్యాట్‌ను ఆశ్రయించారు. తర్వాత డీవోపీటీ హైకోర్టులో పిటిషన్ వేసింది.

## అన్ని విధాలుగా అండగా ఉంటాం...

**- ప్రమాదం వివరాలను ప్రధానికి వివరించిన ముఖ్యమంత్రి**
**- టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్న రేవంత్ రెడ్డి**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్‌ఎల్‌బీసీ పనులు జరుగుతుండగా టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు గాయపడ్డారు. మరికొందరు అందులోనే చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి ముఖ్యమంత్రికి ఫోన్ చేసి వివరాలు అడిగారు.ఎస్‌ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై ప్రధాన మంత్రి ఆరా తీశారు. ఈ ప్రమాదం గురించిన పూర్తి వివరాలను రేవంత్ రెడ్డి వివరించారు. టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రధాని దృష్టికి తీసుకు వెళ్లారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు దగ్గర ఉండి పరిస్థితులను సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ప్రమాదం నేపథ్యంలో అన్ని విధాలా సహకరిస్తామని ప్రధాన మంత్రి హామీ ఇచ్చారు. మరోవైపు, మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రమాద ఘటనాస్థలికి చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం చేరుకుంది. టన్నెల్‌లో చిక్కుకున్న వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కూలీలు ఉన్నారు.

## కులగణనపై బీఆర్ఎస్, బీజేపీ కుట్ర..

**- బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు కులగణనలో వారి వివరాలు నమోదు చేసుకోలేదు**
**- కులగణనపై కోర్టుల్లో కేసులు వేసే ప్రమాదం ఉంది**
**- మాజీ సీఎం కేసీఆర్ ఒక్క రోజులో సర్వే చేసి కాకి లెక్కలు చెప్పారు**
**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్: కులగణన ప్రక్రియ నిర్వీర్యం చేసేలా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్ర పన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. కులగణనపై కోర్టుల్లో కేసులు వేసే ప్రమాదం ఉందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాటిచ్చారని తెలిపారు. బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని చెప్పారు. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని బీసీ కులగణన చేశామని తెలిపారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఒక్క రోజులో సర్వే చేసి కాకి లెక్కలు చెప్పారని అన్నారు. ఆ వివరాలు బయటకు చెప్పకుండా దాచి పెట్టుకున్నారన్నారు. రాజకీయాలకు ఆ వివరాలను కేసీఆర్ వినియోగించుకున్నారని.. కానీ తాము అలా చేయలేదని చెప్పారు. ప్లానింగ్ విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా పెట్టుకుని సర్వే చేశామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే తప్పుడు సర్వే అని ఆరోపించారు. ఎస్సీల్లో 56కులాలు ఉంటే 86కులాలుగా సమగ్ర కుటుంబ సర్వేలో చూపించారని మండిపడ్డారు. తాము చేసిన సర్వేను కొందరు తప్పుపడుతున్నారని... ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని అడిగారు. వారికి ఆ అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేశామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీసీ అని చెప్పుకుంటారని.. .2011లో కాంగ్రెస్ చేసిన బీసీ సర్వే లెక్కలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

## కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నిస్తే ఉద్యోగం పోతుందని రేవంత్ రెడ్డికి భయం

**- కృష్ణా జలాల విషయంలో ఉత్తరం రాసి చేతులు దులిపేసుకున్నారని విమర్శ**
**- రేవంత్ రెడ్డి 'ఆర్' ట్యాక్స్‌పై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సవాల్**
**- రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్న**

కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తే తన ఉద్యోగం పోతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కృష్ణా జలాల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి కేవలం ఉత్తరం రాసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడతామని ఆయన అన్నారు. గతంలో కేసీఆర్ నల్గొండలో ధర్నా చేసిన తర్వాతనే అసెంబ్లీలో ఈ అంశంపై తీర్మానం చేశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో 'ఆర్' ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారని, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి చేతనైతే 'ఆర్' ట్యాక్స్‌పై చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా చర్యలు లేవని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్నించారు. ఆయన బీజేపీలో చేరతారని లోపాయికారి ఒప్పందం ఏమైనా ఉందా? అని నిలదీశారు. అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి బావమరిది అక్రమాలకు పాల్పడ్డాడని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు చేసిందని, అయినప్పటికీ చర్యలు లేవని విమర్శించారు. సుంకిశాల ప్రమాదంలో కూడా రేవంత్ రెడ్డి ఎవరిని కాపాడుతున్నారో తెలుసని కేటీఆర్ అన్నారు.



## ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు...

**- మరో రెండ్రోజుల్లో ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు**
**- జగన్, ఇతర వైసీపీ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దయ్యే ప్రమాదం**
**- అసెంబ్లీకి ఒకరోజు వచ్చి వెళ్లిపోయే ఆలోచనలో జగన్, ఇతర వైసీపీ ఎమ్మెల్యేలు**



ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 24 నుంచి జరగనున్నాయి. ఈ సమావేశాల్లోనే బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజున రాష్ట్ర గవర్నర్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. బీఏసీ సమావేశం అనంతరం, ఈసారి అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరుగుతాయన్న అంశంపై స్పష్టత రానుంది. కాగా, ఈసారి వైసీపీ అధినేత జగన్ తో పాటు, ఆ పార్టీకి చెందిన ఇతర ఎమ్మెల్యేలు కూడా అసెంబ్లీకి హాజరవుతారని తెలుస్తోంది. ఎందుకంటే... వరుసగా 60 పనిదినాల పాటు అసెంబ్లీకి హాజరుకాకపోతే, సదరు ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడుతుందని ఇటీవలే ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఓ ప్రెస్ మీట్ లో చెప్పారు. ఆ లెక్కన జగన్ కు అనర్హత ముప్పు పొంచి ఉందని సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో, శాసనసభ సభ్యత్వాలు రద్దయ్యే ప్రమాదం ఉండడంతో... జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు ఒక రోజు అసెంబ్లీ సమావేశాలకు హాజరై వెళ్లిపోవాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

## చివరి వరకూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతా

**- కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్‌లో చేరబోతున్నట్లు నిన్న ప్రచారం**
**- బీఆర్ఎస్‌లో చేరబోతున్నట్లు జరిగిన ప్రచారాన్ని ఖండించిన కోనేరు కోనప్ప**



సిర్పూర్ కాగజ్ నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్యమంత్రిని కలిశారు. అనంతరం ఆయన పార్టీ మార్పుపై వివరణ ఇచ్చారు. తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్‌లో చేరబోతున్నట్లు జరిగిన ప్రచారాన్ని ఖండించారు. తాను చివరి వరకూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని అన్నారు.కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు నిన్న జోరుగా ప్రచారం సాగింది. అయితే, ఈరోజు ఆయన ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.కోనేరు కోనప్ప 2014 ఎన్నికల్లో బీఎస్పీ నుండి పోటీ చేసి నాటి బీఆర్ఎస్ అభ్యర్థి కావేటి సమ్మయ్యపై విజయం సాధించారు. ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు.018లో మరోసారి బీఆర్ఎస్ నుండి పోటీ చేసి గెలిచారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీశ్ చేతిలో ఓడిపోయారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్‌లో చేరడంతో కోనేరు కోనప్ప అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## హైదరాబాద్‌లో నడిరోడ్డుపై తండ్రిని హత్య చేసిన కొడుకు



**- కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**
**- నిత్యం మద్యం తాగి గొడవ చేస్తుండటంతో తండ్రిని చంపిన తనయుడు**
**- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

మేడ్చల్ జిల్లాలో కన్న కొడుకే తండ్రిని నడిరోడ్డుపై హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ దారుణ ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్‌లోని లాలాపేటకు చెందిన 45 ఏళ్ల మొగిలిని అతని తనయుడు సాయికుమార్ హత్య చేశాడు. తండ్రీకొడుకులు ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పని చేస్తున్నారు. మొగిలి నిత్యం మద్యం తాగి ఇంట్లో గొడవ చేస్తుండటంతో కొడుకు హత్య చేసినట్లు చెప్పారు.శనివారం మధ్యాహ్నం లాలాపేట నుండి మొగిలి బస్సులో బయలుదేరగా, కొడుకు ద్విచక్ర వాహనంపై అనుసరించాడు. ఈసీఐఎల్ బస్ స్టాండ్ వద్దకు రాగానే తండ్రి మొగిలి బస్సు దిగాడు. వెంట తెచ్చుకున్న చాకుతో పది పదిహేనుసార్లు విచక్షణారహితంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడిన మొగిలిని స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డు అందుకున్న సైనిక గ్రూప్

ఆలేరు ఫిబ్రవరి 22 (నిజం చెపుతాం) సైనిక గ్రూప్ రెండు తెలుగు రాష్ట్రాలలో త్రివిధ దళాల్లో చేరడానికి ఆసక్తిగా ఉన్న నిరుపేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి కావలసిన స్టడీ మెటీరియల్ అందజేస్తూ ప్రతి రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో సైనిక వాట్సాప్ గ్రూప్ ద్వారా 8000 మందికి ఉచితంగా ఆన్లైన్లో కోచింగ్,ప్రీవియస్ పేపర్లు,జూమ్ మీటింగ్ ద్వారా త్రివిధ దళాలలో ఉద్యోగం చేస్తున్న వారితో మోటివేషన్ క్లాసెస్ నిర్వహిస్తూ ఇప్పటిదాకా వంద మందికి పైగా భారత సైన్యంలో చేరడానికి కారణం అయ్యారు.అలాగే సైనిక గ్రూప్ తెలుగు రాష్ట్రాలలో ఆకలితో అలమటిస్తున్న వారికి అన్న ప్రసాదాలు,ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం,ఆపదలో ఉన్న నిరుపేదలకు తమ వంతు సహాయం చేస్తున్న సైనిక గ్రూప్ సేవలను గుర్తించి శనివారం నాడు హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో జరిగిన నేషనల్ అవార్డు ఫంక్షన్ లో సైనిక గ్రూప్ సభ్యులను గజమాలతో ఘనంగా సత్కరించి 2025 బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డ్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి,బీసీ కార్పొరేషన్ చైర్మన్ ఒక్కలభరణం కృష్ణమోహన్,సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేరెళ్ల మలాద్రి,సింగర్ అర్జున్,సినీ యాక్టర్,హీరో నరేష్ పాల్గొన్నారు.సైనిక గ్రూప్ వ్యవస్థాపకులు లోకేష్ ముదిరాజ్,ప్రసాద్ ముదిరాజ్,శివ కుమార్ యాదవ్,లాటి సాయికుమార్ లు ఒకవైపు ఉద్యోగం చేస్తూనే ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేస్తున్న వ్యవస్థాపకులను పలువురు సామాజిక వేత్తలు,ప్రముఖులు అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ఇంకెన్నో నిర్వహించాలి అని సూచిస్తూ ఘనంగా సత్కరించారు.




# రాష్ట్ర కబడ్డి పోటీలలో విజయం సాధించిన యాదాద్రి జిల్లా జట్టు



ఆలేరు ఫిబ్రవరి 22 (నిజం చెపుతాం) 34వ రాష్ట్ర కబడ్డీ సబ్ జూనియర్ పోటీలు మూడవ రోజు వికారాబాద్ లో జరుగుచున్న రాష్ట్ర కబడ్డీ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా సబ్ జూనియర్ బాలికల జట్టు మెదక్ జిల్లాపై 12 పాయింట్ల తేడాతో విజయం సాధించి రెండవ రౌండ్ లోకి ఎంటర్ కావడం జరిగింది. ఈ పోటీలలో యాదాద్రి జిల్లా జట్టు 37,మెదక్ జిల్లా జట్టు 25 పాయింట్లు సాధించారు.ఈ క్రీడాకారులను ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గొంగిడిమహేందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు పులపాక అశోక్,రాములు,బుర్ర మహేందర్ యాదవ్,కోశాధికారి గంధమల్ల కుమార్,సహాయ కార్యదర్శి సింగం విజయ్,పూల చంద్రకుమార్,యాట సందీప్,పరశురాం, సాత్విక లు అభినందనలు తెలిపారు.

# అండర్-14, 17 కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ - శస్త్ర స్కూల్ విజేత

మిర్యాలగూడ ఫిబ్రవరి 22 (నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు క్లియర్ స్పోర్ట్స్ గ్రౌండ్లో ఎన్.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-14, 17 కబడ్డీ పోటీలు ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా సాగిన ఈ టోర్నమెంట్లో ఈరోజు ఫైనల్ మ్యాచ్ నిర్వహించగా, శస్త్ర స్కూల్ - చైతన్య స్కూల్ మధ్య హోరాహోరీ పోటీ జరిగింది. ఫైనల్ మ్యాచ్ను వీక్షించేందుకు ముఖ్య అతిథులుగా ఎన్.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు మంత్రాల రుణాల రెడ్డి, గంధం రామకృష్ణ, లావూరి రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు స్నేహభావాన్ని కూడా ప్రోత్సహిస్తాయి. నేటి యువతరం మొబైల్ ఫోన్లపై ఎక్కువ సమయం గడుపుతూ, శారీరక ఉల్లాసానికి దూరమవుతోంది. క్రీడల ద్వారా శారీరక, మానసిక వికాసం సాధించాలి" అని సూచించారు.ఫలితాలు:అండర్-14 విజేత: శస్త్ర స్కూల్అండర్-17 విజేత: శస్త్ర స్కూలన్నరప్: చైతన్య స్కూల్విజేతలకు మొదటి బహుమతిగా ?10,000 నగదు, ట్రోఫీ, రన్నరప్ జట్లకు ?6,000 నగదు, ట్రోఫీ అందజేశారు.బెస్ట్ రైడర్: గౌతం సాయి (చైతన్య స్కూల్)బెస్ట్ డిఫెండర్: లోకేష్ (శస్త్ర స్కూల్)ఈ ఇద్దరికీ సిల్డుతో పాటు నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో లిలిశస్త్ర, చైతన్య స్కూల్స్ కరస్పాండెంట్లు నర్సిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, యువత కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి నాగునాయక్, క్లియర్ గ్రౌండ్ చైర్మన్ రామకృష్ణ, గుడిపాటి కృష్ణ, దాసరి భీమేష్, ఆర్గనైజర్లు భాను ప్రకాష్, రాఘవ, నవీన్, సాయి వేణు, రామకృష్ణ, సన్నీ, ఉపేందర్, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




# పూల రవీందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: యాతాకుల శేఖర్



నకిరేకల్ ఫిబ్రవరి 22( నిజం చెప్తాం ):ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండల పరిధిలోని మోడల్ స్కూల్ నందు తీన్మార్ మల్లన్న టీం నల్గొండ జిల్లా కో కన్వీనర్ యాతకుల శేఖర్ మాట్లాడుతూ "జేఏసీటివో, పిఆర్టియు ఇంటర్ జేఏసీ, టీఎంఎస్టి, టిజిసిజిటిఏ టిజి సిటిఏ, మొదలగు ఉపాధ్యాయ అధ్యాపక ఆచార్య సంఘాలు బలపరిచిన ఉమ్మడి అధికార అభ్యర్థి ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ యొక్క క్రమ సంఖ్య 17 కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి22,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ బాలికల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా డిఓ,ఎమ్డిఓ గా వివిధ అధికారులుగా సోపరిపాలన దినోత్సవం లో విధులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండి.సంధ్యారాణి,జీవి.స్వప్న,కెపద్మ,విద్యార్థులు,తదితరులు,పాల్గొన్నార

# కృషి ఐటిఐ జాబ్ మేళాకు అనూహ్య స్పందన

**- ఈ జాబ్ మేళాలో వెయ్యి మందికి పైగా హాజరైన నిరుద్యోగ యువత అందులో ఎక్కువ శాతం మహిళలే...**
**- అర్హత ఉన్న 120 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత..**
**- విద్యా అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం...?**
**- కృషి ఐటిఐ కళాశాలలో కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 22( నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక బంజారాహిల్స్ కాలనీలోని కృషి ఐటిఐ కళాశాలలో కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని కృషి ఐటిఐ,పారామెడికల్ ఇన్స్టిట్యూట్ నిర్మాణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చిందని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ జాబ్ మేళాకు అర్హత ఉన్న 120 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని అన్నారు. ఎక్కువ అభ్యర్థులు మహిళలే కావడం గమనార్హం. ఈ జాబ్ మేళాలో వెయిటింగ్ లిస్టులో ఉన్న 200 మంది తోపాటు మిగతా అందరికీ కూడా తదనంతరం జరిగే జాబ్ మేళాలలో వారికి కచ్చితంగా ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫార్మా రంగంలో ఎవరైనా ఉద్యోగం రాని నిరుద్యోగ యువత ఉంటే వారు నన్ను సంప్రదిస్తే నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. అనంతరం నిర్మాణ ప్లేస్మెంట్ ఆఫీసర్ సంపత్ మాట్లాడుతూ...1000 మందికి పైగా జాబ్ మేళాకు హాజరయ్యారని అన్నారు. ఎటువంటి ఉద్యోగాలు అయినా సరే జాబు కోసం వెతికే నిరుద్యోగ యువత కృషి ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్ ను సంప్రదించాలని కోరారు. ఈ జాబ్ మేళాకు హాజరైన కంపెనీలు వరుసగా కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్,యాక్సిస్ బ్యాంక్,ముత్తూట్ ఫైనాన్స్, స్ట్రైకర్ ఎలక్ట్రికల్స్,పవన్ మోటార్స్, హెచ్.ఆర్.కో కంపెనీ,బెల్ స్టార్,క్రాఫ్ట్ టెక్ కో ఐటి సొల్యూషన్స్,ఏవీఎస్ డాటా సర్వీసెస్ కంపెనీలకు సంబంధించిన హ్యూమన్ రిసోర్స్ పర్సన్స్,ప్లేస్మెంట్ ఆఫీసర్స్,సీఈవో,కృషి ఐటిఐ ప్రెస్మెంట్ ఆఫీసర్లు రమేష్,శ్యామ్,యాకుబ్,శ్రావణ్ రెడ్డి పాల్గొని ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేశారు.





# నేడే టిజి సెట్-2025 ప్రవేశ పరీక్ష




**- విద్యార్థులు సకాలంలో హాజరు కావాలి-**
**- తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీ(గర్ల్స్)చౌటుప్పల్ ప్రిన్సిపల్ కొండూరు సరోజమ్మ**

చౌటుప్పల్,ఫిబ్రవరి 22 (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రం బంగారుగడ్డ లోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల(గర్ల్స్)లో నేడు టీజీ సెట్-2025 ఐదవ తరగతికి గాను ప్రవేశ పరీక్ష 192 అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపల్ కొండూరు సరోజమ్మ తెలియజేశారు. పరీక్ష సమయం ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:00గంటల వరకు నిర్వహించబడును అన్నారు.అభ్యర్థులు సకాలంలో అంటే ఉదయం10:00 గంటల సమయంలోనే పరీక్ష గదిలోకి పంపించడం జరుగుతుందని తెలిపారు.కావున తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని, సమయానికి వచ్చి తమ పిల్లలకు ఏ గదిలో సీటు కేటాయించారని నిర్ధారణ చేసుకోవాలన్నారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వారి హాల్ టికెట్,ఆధార్ కార్డు,బ్లూ లేదా బ్లాక్ పెన్ను తీసుకుని రావాలని సూచించారు.ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పరీక్ష హాల్లోకి అనుమతి లేదని తెలిపారు.

# అమర జీవి కాందాల రంగారెడ్డి 40వ వర్ధంతి కార్యక్రమం

**- మోడీ కాలంలో కార్పొరేట్ సంస్థలకు రాయితీలు పెరిగాయి-**
**- సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డిలి**

చౌటుప్పల్,ఫిబ్రవరి 22(నిజం చెపుతాం)నరేంద్ర మోడీ అధికారం లోనికి వచ్చిన తర్వాత కార్పొరేట్ సంస్థలకు ప్రాధన్యతలు పెరిగాయని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. శనివారం అమరజీవి కందాల రంగారెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా రెడ్డి బావి గ్రామంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించి రైతాంగ సంక్షేమాన్ని నిరాకరిస్తుందని,బడ్జెట్లో 16 కోట్ల మంది రైతాంగానికి 14 కోట్ల బ్యాంక్ బాకీలు ఉంటే ఇప్పటివరకు మాఫీ చేయని మోడీ ప్రభుత్వం 43 పెద్ద కార్పోరేట్ సంస్థల యొక్క బ్రాంచీల అప్పులు 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారని వారు అన్నారు. ఎరువులకు ఇచ్చే సబ్సిడీ తగ్గించారని,వ్యవసాయ ఉపకరణాల రేట్లు పెంచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్ఎస్పి చట్టాన్ని చట్టబద్ధం చేస్తానని రాతపూర్వక హామీ ఇచ్చి నమ్మకద్రోహం చేసిన మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోడీ అని వారు విమర్శించారు.ఒకే దేశం ఒకే ఎన్నిక అనే విధానాన్ని బలపరిచే బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి,ఇచ్చిన హామీలు అమలు చేయని ఎడల పోటీ చేయడానికి అర్హత లేదని చట్టాన్ని ఎందుకు తీసుకురారని వారు ప్రశ్నించారు.కృష్ణా జలాలు తెలంగాణ రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావలసిన నీటిని రాకుండా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఏకపక్షంగా వ్యవహరిస్తుంటే కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తుందని వారు ఎద్దేవ చేశారు.రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్రాల హక్కులను తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని కృష్ణ గోదావరి బేసిన్ లో లభ్యం అయ్యే గ్యాస్ ను న్యాయంగా ఉమ్మడి రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వకుండా వారికి అనుకూలమైన రాష్ట్రాలకు మళ్ళించడం దారుణమని వారు అన్నారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నెలకొన్న అనేక స్థానిక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం భవిష్యత్తులో సిపిఎం తీసుకోబోయే ప్రజా పోరాటాలను నిర్మిస్తూ ఈనెల 25వ తేదీన వలిగొండ మండలంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,గడ్డం వెంకటేష్,రాగిరి కిష్టయ్య,గోశిక కరుణాకర్,పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ,ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్,చింతల సుదర్శన్,బోయ యాదయ్య,బొజ్జ బాలయ్య,చీరిక సంజీవరెడ్డి,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు చీరిక అలివేలు,మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్,చెరుకు లక్ష్మమ్మ,నందగిరి వసంత,రోడ్డ సోని, కొంతం సుశీల,జక్కిడి రామిరెడ్డి,బోదాసు వెంకటేష్,శాఖ కార్యదర్శి జంగయ్య,మాజీ సర్పంచ్ భీమిడి ప్రభాకర్ రెడ్డి,రత్నం శ్రీకాంత్,గుండ్ల మహేష్,కొంతం శ్రీనివాసరెడ్డి,జక్కిడి రమణారెడ్డి భీమగోని బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాచీన శివాలయం జాతర ప్రచార రథం ప్రారంభం



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి22,(నిజం చెపుతాం) సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ ప్రాచీన శివాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రచార రథాన్ని ప్రారంభించారు ఆలయ అధ్యక్షులు పాలకూరల సతీష్ గౌడ్, మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపాకటాక్షాలు పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వీరమల్ల కేశవులు,పాలకూర యాదయ్య గౌడ్(సూర్య),పట్నం రాములు గౌడ్,దాచేపల్లి ఉమాశంకర్,సురపల్లి జోహార్,సోమనబోయిన కృష్ణ కుమార్,ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# జటంగి మహేష్ భౌతిక దేహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



మోటకొండూరు: ఫిబ్రవరి 22(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జటంగి మహేష్ మరణించాగ ఇట్టి విషయము తెలిసిన వెంటనే శనివారం రోజు వారి నివాసానికి వెళ్లి ఆయన



భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారితో పాటు మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీధర్ రెడ్డి,మోటకొండూరు మండల మాజీ జడ్పీటిసి పళ్ళ వెంకట్ రెడ్డి,బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివరామ క్షేత్ర ఆలయానికి విరాళం అందజేసిన: నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు ఫిబ్రవరి 22 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ.శివరామ క్షేత్ర ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ శ్రీ.కుంభం శ్రీనివాస్ రెడ్డి తన వంతుగా రూ.20,116/- నగదును ఆలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నా రెడ్డి కి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, %ూాజూ% డైరెక్టర్ మేకల మల్లయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు గారు పాల్గొన్నారు...

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చౌటుప్పల్,ఫిబ్రవరి 22(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం బిసి కాలనీలోని ప్రాథమిక పాఠశాల లో హెడ్మాస్టర్ కంచర్ల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు వివిధ తరగతుల పిల్లలకు ఉత్సాహంగా పాఠాలు బోధించి, ఆటలు ఆడించారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించిన విద్యార్థులు పాఠశాల నిర్వహణ గురించి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్ పర్సన్ ఏం.అరుణ, పాఠశాల ఉపాధ్యాయినిలు ప్రభావతి,అన్నపూర్ణ, దుర్గాబాయి,సవిత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా టి.నందు,డీఈవోగా భరత్,ఎంఈఓ గా ఆయేషా,ఎంఎన్ఓ గా సరియు,హెచ్ఎం గా సహస్ర,చైర్మన్ గా శ్రద్ధ,డిప్టీ డిఇఓగా విగ్నేష్, కాంప్లెక్స్ హెచ్ఎం గా చరణ్,ఎండిఓ గా తేజశ్రీ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెచ్ఎం.హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని తన ఆశీస్సులు అందజేశారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన రహీం షరీఫ్



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి22, (నిజంచెపుతాం):భారతీయ రాజకీయవేత్త,రచయిత,భారత స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్త,భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత,ఆయన భారత ప్రభుత్వంలో మొదటి విద్యా మంత్రి మౌలానా భారత రత్న అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ మైనారిటీ నాయకులు ఎండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో అబుల్ కలామ్ ఆజాద్ కి ఘన నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి దుప్పట్లు కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.అనంతరం రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ భారత దేశంలో విద్యావ్యాప్తికి,అభివృద్ధికి,అబుల్ కలాం చేసిన సేవలు మరవలేము అని ఆజాద్ ఆలోచనలను సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలి అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మహ్మద్ వాజీద్,మహిళలు వృద్ధులు,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## - కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి





సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి 22,(నిజం చెపుతాం):మునుగోడు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు ప్రజల ఆరోగ్య పరిరక్షణకై తన తల్లి అయినటువంటి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారు.ఇందులో భాగంగా కంటి సంబంధిత వ్యాధులు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తూ ఆపరేషన్లు చేయించుకున్న ప్రజల వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరిస్తూ ఇంటి పెద్ద కొడుకులా తానున్నానని ఆత్మీయ భరోసాను అందిస్తున్నారు.మునుగోడు ప్రజలు రాజగోపాల్ రెడ్డి సేవలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు అని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# కాకతీయ పాఠశాలలో విద్యాసంబురాలు





## - విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రుల హర్షధ్వానాలు

మిర్యాలగూడ ఫిబ్రవరి 22 (నిజం న్యూస్)కాకతీయ పాఠశాలలో విద్యాసంబురాలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి 5వ తరగతి విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సమకాలీన విషయాలపై ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను తల్లిదండ్రులు ఆసక్తిగా వీక్షించగా, విద్యార్థులు వాటి ప్రాధాన్యతను వివరించి, మానవ జీవితంలో వాటి ఉపయోగాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గెజిటెడ్ హెడ్మాస్టర్ యు. సైదిరెడ్డి (చెన్నయ్ పాలెం), ఉపాధ్యాయులు ఎం. నర్సింహాస్వామి జి. సర్సింహ హాజరై, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో వారు ఎంచుకునే రంగంలో స్థిరపడేలా సహాయపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుని సెల్ ఫోన్ చోరీ

చౌటుప్పల్,ఫిబ్రవరి 22(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుని సెల్ ఫోన్ చోరీకి గురైంది.చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు కు చెందిన లక్ష్మీనారాయణ(54) శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో చౌటుప్పల్ నుండి మునుగోడు కు ఆర్టీసీ బస్టాండులో బస్సు ఎక్కే సమయంలో తన సెల్ ఫోన్ చోరీకి గురైందన్నారు.తన సెల్ ఫోను చోరీకి ఎవరో కొట్టేశారని తెలుసుకొని,పక్కన ఉన్న వాళ్ల ఫోన్ తో తన ఫోన్ కు కాల్ చేయగా అప్పటికే స్విచ్ ఆఫ్ చేయబడి ఉందని,అదే ఫోను కు మునుగోడు బ్రాంచ్ కెనరా బ్యాంకు కు సంబంధించిన తన అకౌంట్ కు ఫోన్ పే,గూగుల్ పే ఉందని వెంటనే మునుగోడు కెనరా బ్యాంకుకు వెళ్లి సంప్రదించగా అప్పటికే సెల్ ఫోన్ దొంగిలించిన నిందితుడు30,వేలు, 40 వేలు 29,వేలు గూగుల్ పే స్కాన్ ద్వారా చేశాడని తెలిపారు.అతను వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేసి కంప్లైంట్ చేయగా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ మాట్లాడుతూ చౌటుప్పల్ పోలీసు వారు ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు దొంగతనాలపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు.బస్సు ఎక్కే సమయంలో ప్రయాణికులు తమ విలువైన సెల్ ఫోన్లు మరియు బంగారు ఆభరణాలపై తగు జాగ్రత్త వహించాలని తెలిపారు.

# నిరుపేద కుటుంబాలకు మాజీ జెడ్పీటిసి బియ్యం వితరణ

తంగళ్లపల్లి, పిబ్రవరి 22, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామానికి చెందిన రాగుల దేవయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నెల రోజుల పాటు కరీంనగర్ సర్కార్ దవాఖానలో చికిత్స పొందుతూ నిన్నటి రోజున మృతి చెందగా, అలాగే ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన అంకం నరసవ్వ నిన్నటి రోజున అనారోగ్యంతో మృతిచెందగా మాజీ జెడ్పీటిసి కోడి అంతయ్య ఇరువురి బాధిత కుటుంబాలను పరామర్శించి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత పేద కుటుంబాలకు తన వంతు సాయం అందించి అండగా నిలిచిన కోడి అంతయ్యకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు, నాయకులు. అంతయ్య వెంట మాజీ సర్పంచ్ రంగయ్య, శ్రీనివాస్, మహేష్, గుండి అనిల్, నవీన్, సత్యనారాయణ, షాదుల్లా భాస్కర్, వేముల కిషన్, మెరుగు తిరుపతి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని రాయగిరి ఎక్స్ రోడ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు చింతల యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో హాజరైన చింతల,చింతల యువసేన ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో ఏర్పాటు చేసిన భారీ గజమాలతో స్వాగతం పలికారు,అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన అభిమానులకు కేక్ తినిపించిన చింతల ఈ సందర్భంగా ఆయన మీడియాతో...మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శనం కోసం రావడం జరుగుతుంది.అలాగే చింతల అభిమానులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా ప్రతి సంవత్సరం నా జన్మదిన వేడుకలను జరుపుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత 20 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో కొనసాగుతున్న పదవి ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో కొనసాగుతున్నను, నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు వెన్నంటే ఉండి నా యొక్క సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,ఓం ప్రకాష్,మాజీ జడ్పీటీసీ సందేల సుధాకర్,ఎంపీపీ కేశవపట్నం రమేష్,డాక్టర్ ర్యకల శ్రీనివాస్,చెన్న మహేష్,గదే శ్రీనివాస్,అంకర్ల మురళీ,చిందం మల్లికార్జున్,బొమ్మారపు సురేష్,మాజీ ఎంపీటీసీ సమల్ వెంకటేశ్,జడల యశీల్ గౌడ్,కస్తూరి పాండు,బోయిని పాండు,బతక అశోక్,ఎడ్ల భరత్ రెడ్డి,పాలెపటి కొండల్,కంకణాలు మహేష్,మల్లెల నాగేందర్ బాబు,పోల ప్రవీణ్,అర్వింద్, సూర్వీ సంపత్ గౌడ్, చింతల యువసేన నాయకులు,సామ రాజేందర్ రెడ్డి,కుతాడి సురేష్,వాళ్ళాపు విజయ్,దండబోయియన్ బాలరాజు,గాజుల నవీన్,పల్లపు రాజు, దోసపటీ హరీష్,వరస మదు,కవాడి నవీన్,అబ్దుల్ ఇర్ఫాన్,మోతే మనోహర్,నాగారం నరేష్,దాసరి పాండు,సుధగని రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ జల సాధన సమితి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు



చౌటుప్పల్ ఫిబ్రవరి 22(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడి పల్లి గ్రామంలో సాగునీటి కోసం శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి గుడి ఆవరణములో శ్రీశ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి మండల ఉపాధ్యక్షులు చీకూరి ఈదయ్య,వెన్ రెడ్డి మోహన్ రెడ్డి అధ్యక్షతన రైతుల సమావేశమును ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో సాగునీటి కోసం నూతన కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల జల సాధన సమితి ఉపాధ్యక్షులు ఈదయ్య,మోహన్ రెడ్డి గార్లు మాట్లాడుతూ... చౌటుప్పల్ మండలం లో తంగడిపల్లి గ్రామం పెద్దది.ఈ గ్రామంలో ఉన్న చెరువు పారుగడి సుమారు 1000 ఎకరాల విస్తీర్ణం లో ఉంటుంది.ఒకసారి చెరువు నిండినట్లయితే వెయ్యి ఎకరాలలో పంట పండుతుంది. చింతలగూడెం గ్రామం వరకు సాగునీరు అందుతుంది.ఒకసారి చెరువు నిండినట్లయితే సుమారు మూడు సంవత్సరముల వరకు గ్రామంలో మంచినీటి కొరత ఉండేది కాదు. సాగునీరు సౌకర్యం ఉన్నట్లయితే అందరికీ పని దొరుకుతుందని అన్నారు.చెరువు సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది.చెరువు నిండినట్లయితే పీపుల్ పహాడ్, దేవలమ్మ నాగారం గ్రామాల వరకు నీరు వస్తుంది. అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాలలో గాని,చెరువు కింద ఉన్న బోర్ బావులలో కూడా నీరు సమృద్ధిగా ఉంటుందని తెలిపారు.శ్రీ శ్రీ ఆందోల్ జన సాధన సమితి సాగునీటి కోసం చేసే ఉద్యమంలో మేము కూడా పునరు అంకితం కావాలని గ్రామంలో ఉన్న రైతులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షునిగా బొప్పిడి రామచంద్రారెడ్డి,ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశం,గౌరవ సలహాదారులుగా అరిగే బీరయ్య,సిలువేరు నరసింహ, ఉపాధ్యక్షులుగా గుండెబోయిన సత్యనారాయణ,బండి వెంకటేశం,ఎర్రబోతు శేఖర్ రెడ్డి,బుంగపట్ల రవి,సహాయ కార్యదర్శులుగా బొజ్జ వెంకన్న,ఎర్రబోతు శ్రీనివాస్ రెడ్డి,ఇట్టగోని జంగయ్య,కోశాధికారి బొడ్డు రామదాసు, కార్యవర్గ సభ్యులుగా మద్దెల రంగయ్య,కేతరాజు గోపాలు,గట్టు రామచంద్రం,అరిగే వీరస్వామి,జాల జంగయ్య,గంధంసిరి ఎల్లయ్య,కందుల పుల్లయ్య,చింతల గణేష్,అంతటి విష్ణు, సిలివేరు యాదయ్య, సిలివేరు జంగయ్య,జాల నరసింహ,కందుల సత్తయ్య,సొప్పరి శంకరయ్య,గట్టు లింగస్వామి,సోప్పరి అంజయ్య,బుట్టి లలిత,బుట్టి లక్ష్మమ్మ మరియు రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన మండల నాయకులు



చందుర్తి ఫిబ్రవరి 22(నిజం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బిజెపి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ " ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులైన చిన్న మైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య లను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. తెరాస పార్టీ అభ్యర్థిని పెట్టడానికే భయపడిందని, అధికార కాంగ్రెస్ పార్టీ పెట్టిన అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రజా సేవకు దూరంగా ఉండే వ్యక్తి అని, నరేందర్ రెడ్డి విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు కూడా నేడు ఓటు వేయడానికి సిద్ధంగా లేరని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా విద్యార్థులను ముక్కు పిండి మరి ఫీజులు వసూలు చేయించాడని ఆరోపించారు. బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ప్రజాసేవలో అనునిత్యం పరితపించే నాయకుడని, స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేకమందికి అండగా నిలిచారని, ప్రశ్నించే గొంతుకను తప్పకుండా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్, కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సనుగుల ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం




చందుర్తి ఫిబ్రవరి 22(నిజం న్యూస్): సనుగుల ప్రాథమిక పాఠశాల లో మొట్ట మొదటి భారత విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు, ఇందులో ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి చిత్ర పటానికి పూల మాళలు వేసి నివాళులు అర్పించారు,ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఒక భారతీయ రాజకీయవేత్త, రచయిత, భారత స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్త. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, ఆయన భారత ప్రభుత్వంలో మొదటి విద్యా మంత్రి అయ్యారు. ఆయనను సాధారణంగా భారతదేశంలో విద్యా పునాదిని స్థాపించడంలో ఆయన చేసిన కృషిని భారతదేశం అంతటా జాతీయ విద్యా దినోత్సవంగా గుర్తించారు, తత్వశాస్త్రంపై గ్రంథాలు రచించాడు. జర్నలిస్ట్‌గా తన రచనల ద్వారా, బ్రిటిష్ రాజులను విమర్శించే రచనలు మరియు భారత జాతీయవాద కారణాలను సమర్థించడం ద్వారా అతను ప్రాముఖ్యతను సంతరించుకున్నాడు. 1919 రౌలట్ చట్టాలకు నిరసనగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నిర్వహించడానికి పనిచేశాడు. ఆజాద్ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం, భారతదేశానికి స్వరాజ్ లక్ష్యాన్ని ప్రోత్సహించడం వంటి గాంధీ ఆదర్శాలకు తనను తాను అంకితం చేసుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ,కోరెపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి, చింతల హరిష్మా, యాస నవ్య, ఎగోళం మాదవిలు పాల్గొన్నారు.

## ప్రజలకు అనువైన ప్రదేశంలోనే వ్యవసాయ మార్కెట్ శంకుస్థాపన చేయాలి

**- బి బాలరాజ్ బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు**



ఈరోజు గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామ శివారులో నూతన వ్యవసాయ మార్కెట్ శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి వ్యవసాయ మార్కెట్ గోపాల్ పేట టౌన్ లో పెడితే స్థానికంగా ఉన్నటువంటి వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అదేవిధంగా వ్యాపారాలు వృద్ధి చెందుతాయి మరియు మార్కెట్ కు వచ్చే రైతులకు సౌకర్యంగా ఉంటుంది కానీ ఒక వ్యక్తి స్వార్థం కోసం పోలికేపాడు శివారులో ఎక్కడో సౌకర్యం లేని జిల్లా బార్డర్ ప్రాంతంలో శంకుస్థాపన చేయడం జరుగుతుంది దానివల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదు ప్రస్తుతం వనపర్తి లో ఉన్న అధునాతన మార్కెట్ యార్డ్ లో రైతులు తెచ్చిన ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వనందుకు రైతు నష్టపోతున్నారు రైతు మార్కెట్ యార్డ్ కు రావాలంటే రైతుకు రైతుబంధు నీళ్లు కరెంటు సరిగ్గా ఇవ్వట్లేదు. ఇవన్నీ ఇస్తేనే కదా రైతు మార్కెట్ కు వచ్చేది ఇక్కడ నిర్మిస్తున్న మార్కెటు యార్డ్ ఏ ఒక్క రైతుకు కూడా లాభం చేకూరదు.

# వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి సహకారం...

**- నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే ఎమ్మెల్యే మేఘారెడ్డి**
**- వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 22 (నిజం చెపుతాం)వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులు ప్రజా ఉపయోగపరమైన పనులపై దృష్టి సారించి పనుల్లో వేగవంతం పెంచాలని,వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లవేళల సహకరిస్తానని, వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి కష్టపడే తత్వం గల వ్యక్తి ఉన్నాడని ఆయన ప్రతిపాదించిన ప్రతి పనిని తాము ఆమోదించి మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.శనివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రా నిర్మాణానికి, వ్యవసాయ శాఖ మంత్రితోపాటు టూరిజం శాఖ మాత్యులుజూపల్లి కృష్ణారావు,ఎంపీ మల్లు రవి గార్లతో కలిసి శాసనసభ్యులు మేఘారెడ్డి భూమి పూజ చేశారూ.అనంతరం వెల్టూరు గ్రామ చేనేత కాలనీలోని ఉన్ని పారిశ్రామిక సంఘం ను వారు సందర్శించి చేనేత కార్మికులతో మాట్లాడారు, ఇక్కడ కార్మికులు తయారుచేసిన రగ్గులకు ఫినిషింగ్ కోసం హర్యానా వెళ్ళవలసి వస్తుందని ఆ ఫినిషింగ్ యూనిట్ను తమకు మంజూరు చేయవలసిందిగా శాసనసభ్యులు మేఘారెడ్డి మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు.అందుకు ఆయన సానుకులంగా స్పందించారు. ఉన్ని చేనేత పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పనికి తగ్గ వేతనం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని మంత్రి ఆదేశించారూ.అనంతరం జాతీయ రహదారి బుర్రవాగు స్టేజి నుంచి మోజర్ల గ్రామానికి వెళ్లే రహదారిలో నిర్మించే బ్రిడ్జిల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.పెద్దమందడి మండలంలో నిర్మించే 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు.

# 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6/ సాధనకై పోరాడుదాం..

**-ఏఐటీఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్య**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి22,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా దొరన్ననగర్‌లో ఫిబ్రవరి 22న ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ సనప పొమ్మయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2025 సీజన్లో తునికాకు కూలీలకు కనీస మద్దతు ధర రూ. 6/గా నిర్ణయించి, ప్రభుత్వమే నేరుగా సేకరణ చేపట్టాలని కోరారు. తునికాకు కూలీలు ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో, వారి జీవన స్థితిగతులు మరింత కష్టంగా మారాయని అన్నారు.

### యూనిట్ల టెండర్లు వెంటనే వేయించాలి...

రాష్ట్రంలో 196 తునికాకు సేకరణ యూనిట్లు ఉన్నాయి. అయితే, కొన్ని యూనిట్లు అనేక సంవత్సరాలుగా సరిగా నిర్వహణలో లేకుండా ఉన్నాయని, దీనివల్ల కూలీల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని ఏఐకేఎంఎస్ నేతలు ఆరోపించారు. కాంట్రాక్టర్ల చేతికి తునికాకు సేకరణను అప్పగించడం వల్ల కూలీలకు రావాల్సిన ప్రయోజనాలు తగ్గిపోతున్నాయని తెలిపారు. అందుకే ప్రభుత్వం తునికాకు యూనిట్లకు సంబంధించిన టెండర్లు వెంటనే వేయించి, సమర్థవంతంగా నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

### సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి...

తునికాకు సాగు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఏడాది సరైన సమయానికి ప్రూనింగ్ (తరచుగా కొయ్యడం) జరగాల్సిన అవసరం ఉందని రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రూనింగ్ ఆలస్యం అవడం వల్ల ఆకుల ఉత్పత్తి తగ్గిపోతోందని, దీంతో తునికాకు పరిశ్రమ దెబ్బతింటోందని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో ప్రూనింగ్ పనులకు నిధులు కేటాయించి, రైతులకు తగినమార్గదర్శకాలు అందించాలన్నారు.

### బోనస్ చెల్లింపుల్లో అవకతవకలుసమగ్ర విచారణ జరపాలి...

తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్ చెల్లింపుల్లో అవినీతి జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బోనస్ నిధులను కూలీలకు ముందుగా చెల్లించాలని, మధ్యవర్తుల అక్రమాలను తక్షణమే విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ డిమాండ్ చేసింది. కూలీల హక్కులను హరిస్తున్న నెట్వర్క్‌ను ప్రభుత్వం అణిచివేయాలని, బాధ్యులను శిక్షించాలని కోరారు.

### ప్రాణ నష్టం జరిగితే 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి...

తునికాకు సేకరణ సమయంలో కూలీలు అనేక రకాల ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరు ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు తీవ్రంగా గాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఏఐకేఎంఎస్ డిమాండ్ చేసింది. అలాగే, ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తునికాకు కూలీలకు వృద్ధాప్య పింఛను, వైద్య బీమా వంటి ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ సిద్దబోన జీవన్, దొంతోజు ఉపేందర్, సెర్ఫోదిన్, బి. రాంసింగ్, బి. వెంకటేశ్వర్లు, కోటక్క, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ఏజెన్సీ షెడ్యూల్ గ్రామమే న్యాయ పోరాటానికి మేము సిద్ధమే

**- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్**
**- తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వరరావు దొర**



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 22 నిజం చెబుతాం గూడూరు మండలంలోని కొమరం భీం కమ్యూనిటీ హాల్ లో తుడుందెబ్బ మండల అధ్యక్షులు లింగాల కిరణ్ అధ్యక్షతన జరిగినటువంటి అత్యవసర సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950 అమలులోకి వచ్చినప్పటి నుంచి భారత రాజ్యాంగ గెజిట్లో గుర్తించబడిన షెడ్యూల్ గ్రామాల లిస్ట్ లోని గూడూరు గ్రామం మండలం కూడా ఉందని ముమ్మాటికి గూడూరు గ్రామం మండలం షెడ్యూలు ప్రాంతమైనవి గత పూర్వకాలం నుండి బ్రాహ్మణపల్లి మరి మిట్ట మచ్చర్ల దామరవంచ మట్టవాడ గ్రామాలలోని ఆదివాసి ప్రజలు పూర్వకాలకు మా పెద్దలు గూడూరు గ్రామంలో నివసించారని అందుకుగాను సాక్షాదారాలతో సహా ఉన్నాయానీ పూర్వంలో గూడూరు గ్రామాన్ని మా ఆదివాసి దొర పటేల్ ని జీవించి ఉన్నారని మూడు దాపాలు సర్పంచ్ గా పాలించారని ముమ్మాటికీ గూడూరు షెడ్యూల్ గ్రామమే గూడూరు గ్రామాన్ని షెడ్యూల్ గ్రామం కాదని గిరిజనేతర్లు అనడంలో అర్థం లేదని కొంతమంది కావాలని వారి స్వార్ధ స్వలాభాల కోసం గిరిజనేతరులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారికి త్వరలోనే బుద్ధి చెబుతామని గత సంవత్సర క్రితం బీసీ గౌడ్ కులస్తులను ఎస్టీలో కలపాలని ఎస్టీ గజ్జి టు గౌడలు ఉన్నారని తప్పుడు సమాచారం వారికిస్తూ వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి ఈ విషయం గౌరవ శ్రీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు వద్దకు వెళ్ళినారు అక్కడ పరాజయం పాలై గౌరవ శ్రీ ఉపముఖ్యమంత్రి వెంకయ్య నాయుడు గారు బీసీలుగా ఉన్న గౌడులను ఎస్టీలుగా కలపడం కుదరదని చెప్పితే తిరిగి వచ్చిన చిల్లర చెంచాలు వీరి బుద్ధి ఇంకా మారలేదు గూడూరు మండలంలోని ఆదివాసి షెడ్యూల్ ప్రాంతం షెడ్యూల్ ఆక్టర్ ప్రకారం గిరిజన కోఆపరేటివ్ సొసైటీ చందవలసిన చెరువులపై జీవన ఉపాధి కొల్లగొట్టి చాపల చెరువులను ఆక్రమించుకోవాలని చూసినటువంటి ముదురాజులను చెరువులు మీకు ఇప్పిస్తామని ఉసిగొలిపి ముదిరాజు కులస్తుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి కోర్టులలో కేసులు వేసి చివరిగా ఆదివాసీలకు చెరువులు కుంటల పై హక్కులు ఉంటాయని హైకోర్టు జడ్జిమెంట్ ఇవ్వగా ఓటమికి బంగపాటు అయినటువంటి ముదిరాజులు వారి సమయాన్ని ధనాన్ని వృధా చేసుకున్నారు మేము ఎన్నోసార్లు బీసీ సోదరులకు చెప్పాము షెడ్యూల్ యాక్ట్ గురించి అయినా వినకుండా చిల్లర ఒకరిద్దరూ నాయకుల మాటలు నమ్మి భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అలజడులు సృష్టిస్తూ గొడవలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారు కలిసి ఉన్నటువంటి మనుషుల మధ్యల విద్వేషాలను రెచ్చగొడుతున్నారు అమాయక ఆదివాసుల హక్కులను భంగం కలిగించాలని ఈరోజు గూడూరు మండలం గ్రామం ఏజెన్సీ కాదంటూ సుప్రీంకోర్టులో కేసు వేసినట్టు మా దృష్టికి వచ్చింది మేము కూడా న్యాయపోరాటానికి సిద్ధమే కానీ ఈ కేసు గెలిచిన తదుపరి గిరిజనేతరుల పరిస్థితి ఏమిటి అనేది గిరిజనేతారులు అర్థం చేసుకోవాలి గిరిజనేతరులు తలకింద తపస్సు చేసిన షెడ్యూల్ గ్రామాలను తొలగించలేరుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గూడూరు మండలంలోని అక్రమ వలసదారులను ఏజెన్సీ నుండి తరలించాలి భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు 1/59 1/70 చట్టాలకు ఆర్టికల్ 19(5)కి విరుద్ధంగా షెడ్యూల్ ఏజెన్సీ గ్రామమైనటువంటి గూడూరులోని అక్రమ కట్టడాలు నిర్మించి బహుల అతస్తులు నిర్మాణం చేస్తున్నటువంటి నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలి ఏజెన్సీ షెడ్యూల్ గ్రామమైనటువంటి గూడూరు లోని అక్రమ చొరబాటుదారు గిరిజననేతరులను అనుమతులు లేని అక్రమ వ్యాపారులను గుర్తించి వారి రేషన్ కార్డు ఓటర్ కార్డు ఆధార్ కార్డులను రద్దు చేయాలిలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బోల్లి సారయ్య తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు పడగ మంగయ్య దొర ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దారం సాంబయ్య దొర పటేల్ గూడూరు మండల అధ్యక్షులు కొట్టం వజ్జయ్య మండల కార్యదర్శి ఈసం మల్లికార్జున్

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# డంపింగ్ యార్డు పరిశీలన...

**- లెనిన్ వచ్చల్ టోప్పు, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు)**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22,( నిజం న్యూస్) మహబూబాబాద్ మునిసిపాలిటీ కి చెందిన డంపింగ్ యార్డును, పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం (స్థానిక సంస్థల) అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు. ఈ సందర్భంగా మునిసిపాలిటీ నుంచి ఎంత చెత్త సేకరణ జరుగుతోంది, ఎన్ని ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నాయని అడిగారు. రోజుకు ఎన్ని మెట్రిక్ టన్నుల చెత్తను ట్రాక్టర్లు, ఆటోల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తను యార్డులో వేరు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్, ఇతర ప్రాంతాలలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసి, కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్.రవీందర్, శానిటరీ ఇన్స్పెకర్ కర్ణాకర్, తోట రాజేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతీ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాటశాలలను,జ్యోతి బాపూలే విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ..





**- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఆశ్రమ బాలుర, బాలికల పాటశాలను, మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాన్ని శనివారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారంగా భోజనం రుచికరంగా అందించాలని, విద్య బోధిస్తున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, పడక గదులు, పరిసరాలు, స్టోర్ రూం, వంటగదులను అదనపు కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. వేడి వేడి పౌష్టికరమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాట్యంశాలలోని పలు అంశాలపై ప్రశ్నలు వేసి వారి యొక్క తెలివితేటలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

# సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు




బయ్యారం:ఫిబ్రవరి. 22.(నిజం చెపుతాం)మండల పరిధిలో గల గంధం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలోని నామాలపాడు, సమ్మక్క సారక్క టెంపుల్ ఆవరణంలో సంపూర్ణ సురక్ష కేంద్రం వారి ఆధ్వర్యంలో మేనేజర్ రమేష్ అధ్యక్షతన మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. జిల్లా హెచ్ఐవి, ఎయిడ్స్, టీ బి ,ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, దాదాపు 284 మందిని ఓపి చూశారు. ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను కూడా పరీక్షలు చేయడం జరిగింది, అదేవిధంగా కంటి సంబంధించిన ఐస్క్రీనింగ్, చెవి ముక్కు గొంతు పరీక్షలు కూడా చేయడం జరిగింది, రెండు వారాల నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ, క్షయ వ్యాధికి సంబంధించిన తెమడ పరీక్ష తీసుకోవడం జరిగింది, హెచ్ఐవి,ఎయిడ్స్, సుఖలైంగిక వ్యాధుల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి,డాక్టర్ సతీష్,డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ సాగర్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివ, డాక్టర్ పృథ్వి,, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు,పురుషోత్తం సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,దిశా క్లస్టర్ ఆఫీసర్ సారయ్య సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్ ఎన్ టి ఈ పి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్,ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్ ఎల్ టీ రమేష్, నూతన్, ఫార్మసిస్ట్ ప్రసాద్ సూపర్వైజర్ కృష్ణ చైతన్య, శ్రీ సత్య లైన్స్ ఐ హాస్పిటల్స్ సహాయ సహకారంతో, ఉచిత కంటి పరీక్షలు చెసి రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు.

# ప్రీ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు తెలిపారు.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 22: భూపాలపల్లి లో మార్చి 08 న జరిగబోయే జాతీయ లోక్ అదాలత్ కంటే ముందు ఈనెల 26 నుండి మర్చి 07 వరకు ప్రీ లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని కక్షిదారులు రాజి మార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు తెలిపారు. రాజి మార్గంలో పెద్దఎత్తున కేసులు పరిష్కారం చేసే ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని గౌరవనీయులు జడ్జి గారు తెలిపారు. రాజి పడదగిన అన్ని సివిల్, క్రిమినల్, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్థి తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులు పరిష్కరించబడతాయని వారు అన్నారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని జడ్జి అన్నారు. రాజి మార్గమే రాజా మార్గమని, సోదరభావంతో స్నేహపూర్వక వాతారణం లో ప్రజలు జీవించాలని వారు సూచించారు .

# జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నునవత్ రాధా ను శాలువాతో సత్కరించిన

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి**
**- మాజీ ఎంపీపీ నునవత్ రమేష్**



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 22 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రానికి విచ్చేయగా.. గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కత్తి స్వామి ఆహ్వానించి, వారిఆధ్వర్యంలో రెండవసారి ఏకగ్రీవంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు నూనావత్ రాధా అభినందనలు తెలియజేస్తూ., శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ శ్రీ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు గూడూరు మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న, జిల్లా నాయకురాలు సమ్మక్క గూడూరు బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, దామరవంచ మహిళ గ్రామ పార్టీ అధ్యక్షురాలు భూక్య పద్మ, వాంకుడోత్ బాలు, షేక్ చాంద్ పాషా, గళ్ళ చంటి మరియు అభిమాన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ మాంటిసోరి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 22,(నిజం న్యూస్ ): నర్సంపేట పట్టణంలోని స్థానిక న్యూ మాంటిసోరి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురువిద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయుల వలె విద్యాబోధన తమ సహ విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధాన అధ్యాపకురాలుగా జరుపుల అనూష,డీ.ఈ.వో.గా మండల వరుణ్ తేజ్,ఎం.ఈ.ఓ గా నానబాల స్పందన,ఎమ్మెల్యేగా బైరెడ్డి మోక్షిత్ రెడ్డి,పలువురు విద్యార్థిని విద్యార్థులు సంబంధిత సబ్జెక్టు టీచర్లుగా వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో అత్యంత ప్రభావితమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి ఎంతో దోహదం చేస్తుందని అంకితభావం కలగలిసిన ఉపాధ్యాయుల యొక్క పనితీరు వల్ల విద్యార్థుల భవిష్యత్తు గొప్పగా ఉంటుందని తెలియజేశారు అటువంటి ఉపాధ్యాయ ఉపాధ్యాయులుగా ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు చాలా చక్కగా విద్యార్థులకు పాటలను బోధించారని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధాన అధ్యాపకులు కంభం రాజా పాపిరెడ్డి. ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులకు ప్రత్యేక బహుమతులతో వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలను వేధిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు.. షీ టీంలున్నాయి జాగ్రత్త

**- సునంద, షీ టీం ఆర్ ఎస్ ఐ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 నిజం న్యూస్ మహబూబాబాద్ ఎస్పీసుదీర్ రామ్నాథ్కేకన్, ఆదేశానుసారంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల, ముత్యాలమ్మ గూడెం, మహబూబాబాద్లో. ఈ అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. షీ టీం ఆర్ ఎస్ ఐ సునంద సంయుక్తంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీం, భరోసా,మానవ అక్రమ రవాణా, సైబర్ క్రైమ్స్ గురించి వివరిస్తూ,విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని, అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అన్నోన్ లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని,దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100 సేవలను గాని లేదా షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని వివరించినారు. ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడుఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వంప్రవేశపెట్టినటువంటి టి- సేఫ్ ఆప్ (ట్రావెల్స్ సేఫ్) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని, అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని ,సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీసంప్రదించాలనితెలియపర్చనైనది. షీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్నిఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియాలో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. ఇంకా మానవ అక్రమ వివాహ రవాణ, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, క్యూఆర్ కోడ్ పిటిషన్, సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 500 మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని, తమ వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువుపోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల స్కూల్ ఇన్చార్జి మొగిలయ్య సార్, అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది అరుణ,పార్వతి ,భరోసా నుండి జయశ్రీ,బేబీ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి సుప్రజ తదితరులు పాల్గొనడం జరిగింది.




# అంగన్ వాడి కేంద్రాలకు తాళాలు...

**-అంగన్వాడీ సూపర్ వైజర్స్ పర్యవేక్షణ శూన్యం.**







బయ్యారం:ఫిబ్రవరి. 22.(నిజం చెపుతాం )బయ్యారం మండల పరిధిలో గల పలు అంగన్ వాడి కేంద్రాలు నామ మాత్రంగా విధులు నిర్వహింసిస్తున్నారని, సెంటర్ లలో ఆయాలతో విధులు నిర్వహిస్తూ,టీచర్లు వారి స్వంత పనుల్లో నిమగ్నమై పోతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మండలంలో 29 పంచాయతీ పరిధిలో 90 మిని, మెయిన్ అంగన్ వాడి సెంటర్ లలో టీచర్లు విధులు నిర్వహిస్తున్లారు. శనివారం కాచపల్లి పంచాయతీ పరిధిలోని మొట్ల గూడెం,కోయ గూడెం,చొక్లా తండ,సోమ్లా తండా,పాప్లి తండ పంచాయతీ పరిధిలో చుంచుబంధం తండా మిని అంగన్ వాడి కేంద్రాలకు శనివారం తాళాలు వేసి ఉన్నాయి. కిష్టాపురం అంగన్ వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ విధులకు హాజరు కాకుండా ఆయాలతో మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలకు పౌష్టికాహారం ఇస్తూ విద్యాబుద్ధులు నేర్పుటకు అంగన్వాడీ సెంటర్స్ ఏర్పాటు చేశారు,దీనితో మండలంలో అంగన్వాడీ సెంటర్ లపై సూపర్వైజర్ల పర్యవేక్షణ లేకపోవడంతో అంగన్వాడీ కేంద్రాల్లోని టీచర్లు,ఆయాలు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అంగన్వాడి టీచర్లు వారి సొంత గ్రామాలలో మొక్కుబడిగా విధులు నిర్వహిస్తూ వారి సొంత పనులు నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనిపై మండల అంగన్ వాడి సూపర్ వైజర్ కు ఫోన్ చేయగా వారు అందుబాటులో లేరు. దీనిపై మహబూబాబాద్ జిల్లా అంగన్ వాడి సిడిపిఓ శిరీష ను వివరణ కోరగా అంగన్ వాడి టీచ్చర్లు సూపర్ వైజర్ లకు ముందస్తు సమాచారం లేకుండా,అంగన్ వాడి కేంద్రాలకు తాళాలు వేస్తే సూపర్ వైజర్, టీచర్లకు మెమో జారి చేస్తామని తెలిపారు. దీనిపై మండల సూపర్ వైజర్ లకు ఫోన్ చేసి పూర్తి సమాచారం తీసుకొని బాధ్యులపై తదుపరి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యతకి వేసి గెలిపించాలి

**- బిజెపి జాతీయ మహిళా అధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ,**





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 22(నిజం న్యూస్ నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరంగల్ జిల్లా నర్సంపేటలోని బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మరియు జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలోని ఉపాధ్యాయులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ మహిళా అధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ, బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులిసరోత్తం రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్లి గార్లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు బీజేపీ బలపరిచిన అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి గారికి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించగలరని కోరారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం 42 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో కీలక పాత్రపోషించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు నేడు ఈ దుస్తితి ఎందుకు వచ్చిందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చివరకు కష్టాలు, కన్నీళ్లు, బాధలే మిగిలాయి. స్వరాష్ట్రంలో ఇంకా జీతభత్యాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, గ్రాట్యుటీ బిల్స్ కోసం ఎదురుచూస్తూన్న పరిస్థితి దాపురించింది. చేతగాని కాంగ్రెస్ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ, డీఏ, జీపీఎఫ్, మెడికల్, గ్రాట్యుటీ సమస్యలు ఇంకా తీరలేదు. రిటైర్డ్ ఉద్యోగులకు అందాల్సిన బెనిఫిట్లకు కూడా దిక్కులేని దుస్థితి దాపురించింది. అసమర్థ కాంగ్రెస్ పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చేసింది. జీవో 317 మీద, పీఆర్సీ కోసం, డీఏలతో సహా బకాయిల విడుదల కోసం ప్రభుత్వం మీద పోరాటం చేసింది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే అని.. ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం, వారి డిమాండ్లు నెరవేరడం కోసం లాఠీదెబ్బలు తిన్నది, జైళ్లకు వెళ్లింది బిజెపి కార్యకర్తలు అని గుర్తించుకోవాలి. కష్టాల్లో తోడుగా నిలిచిన బిజెపి తరపున బరిలో నిలిచిన శ్రీ పులి సరోత్తం రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారుఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, కుసుమ సతీష్, నర్సంపేట కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, కాలేజ్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్ శర్మ, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ బైరి మురళీకృష్ణ, నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి మరియు కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# యూరియా కొరత లేదు.. రైతులు అధైర్య పడొద్దు...

**-తొర్రూరు వ్యవసాయ అధికారి భాస్కర్**



తొర్రూరు ఫిబ్రవరి 22(నిజం చెప్పుతాం)మండలంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందవద్దని తొర్రూరు వ్యవసాయ అధికారి ఎ.భాస్కర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేర యూరియాను అందిస్తామని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దని,రబీ సీజన్ లో మండలంలో 3400 పైచిలుకు మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందన్నారు.ప్రతిరోజు 60 నుంచి 80 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.రైతులకు అవసరం మేర యూరియా ప్రతిరోజు అందిస్తామని తెలిపారు.రైతులు యూరియా గురించి అధైర్య పడవదని తెలిపారు.

## నిజం చెపుతాం న్యూస్ ఎఫెక్ట్



**- రోడ్డంత గుంతలే అనే వాస్తవ కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం**



రోడ్డంతా గుంతలే.. నర్సంపేట మార్కెట్ 17 వ వార్డు రోడ్డుకు మోక్షమెపుడు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 20(నిజం న్యూస్ )నర్సంపేట రైతు మార్కెట్ సమీపంలో ఉన్న 17 వ వార్డు మట్టి రోడ్ అడుగో గుంత.. గజానికో గొయ్యిలా మారాయి. గతుకులు, గుంతల రోడ్లపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. వర్ష కాలం వస్తే రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడ గుంత ఉందో.. ఏ పక్కన గొయ్యి ఉందో తెలియక వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతర్గత రోడ్ల దుస్థితి ఘోరంగా మారింది. చినుకు పడితే చిత్తడిగా మారి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వర్షాలకు ఉన్న రోడ్లు దెబ్బతింటే.. కంకర తేలిన రహదారుల్లో ప్రయాణం అంటేనే వాహనదారుల్లో వణుకు వస్తోంది. రాత్రి వేళ గుంతలు పడిన మార్గాల్లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అంతే కాకుండా సైడు కాల్వలు సరిగా లేక అక్కడ ఉన్న వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు వెంటనే అధికారులు స్పందించి సీ సీ రోడ్, సైడ్ కాల్వలు వేపివ్వాలని అక్కడ ఉన్న వార్డు ప్రజలు కోరుచున్నారు.

నిజం చెపుతాం

Nijam Cheputham Daily Newspaper 21-02-2025 - TS&AP Edition
https://www.nijamnews.in/clip/114608

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 22(నిజం న్యూస్ ).నర్సంపేట మార్కెట్ 17వ రోడ్డుకు మోక్షం ఎప్పుడు అనేటువంటి శీర్షికతో ప్రచురితమైన నిజం న్యూస్ కథనానికి స్పందించి 17వ వార్డు రోడ్డుపై గల గుంతలను చిత్తడిని తొలగించి సత్వరమే తాత్కాలికమై న మరమ్మత్తులను చేశారు ఈ సందర్భంగా నిజం న్యూస్ నియోజకవర్గ ఇంచార్జి రవి కి 17వ వార్డు సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# గుండె సమస్యలపై అవగాహన సదస్సు...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 22 :-స్థానిక టీమ్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రముఖ గుండె వ్యాధుల వైద్య నిపుణులు డా ఆదినారాయణ చేగుండె కవాట వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" గుండె కవాట వ్యాధి అవగాహన దినోత్సవం ఫిబ్రవరి 22న జరుపుకుంటామని,గుండె వ్యాధి భారాన్ని తగ్గించడానికి హార్ట్ వాల్వ్ వ్యాధులు- ప్రమాద కారకాలు, లక్షణాలు, గుర్తింపు మరియు చికిత్స - గురించి అవగాహన పెంచడానికి అంకితం చేయబడిన వార్షిక దినోత్సవం అని తెలిపారు. నోటి ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ వహిస్తే మన గుండె ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవచ్చని తెలిపారు.డా ఆదినారాయణ మాట్లాడుతూ" గుండె కవాట వ్యాధులు ఈ క్రింది కారణాల వల్ల సంభవిస్తాయని ..వయసు పెరగడం వలన గుండె కవాటాలలోకాల్షియం పేరుకుపోవడం,కొరోనరీ ఆర్టరీ వ్యాధి, గుండె కణజాలాలను బలహీనపరుస్తుందనిఇన్ఫెక్షన్ కలిగించే బ్యాక్టీరియా పేరుకుపోవడంరేడియేషన్ ఎక్స్పోజర్ వంటివి ప్రధాన కారకాలని అన్నారు.గుండె కవాట వ్యాధులలో సాధారణంగా కనపడే లక్షణాలు..వ్యాయామంతో ఛాతీలో నొప్పి (యాంగిన )శ్వాస ఆడకపోవడం (డిస్నియా)అలసటపని చేస్తున్నప్పుడు తలతిరుగుతున్నట్లు లేదా మూర్ఛపోతున్నట్లు అనిపించడంక్రమరహిత హృదయ స్పందనలు (అరిథ్మియా) లేదా గుండె దడ అసాధారణ రక్తపోటు స్థాయిలు చీలమండలు లేదా కాళ్ళ వాపులు వంటి లక్షణాలు కనపడితే వెంటనే కార్డియాలజిస్ట్ కి చూపించుకోవాలని కోరారు

# శ్రీ చిట్టి పిల్లారయ్య దేవస్థానంలో పుత్రగణపతి వ్రతం



మచిలీపట్నం,ఫిబ్రవరి 22,కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం బుట్టాయిపేట లో వేంచేసియున్న శ్రీ చిట్టి పిల్లా రయ్య దేవస్థానంలో మార్చి 3వ తేదీన పుత్ర యోగం,పుత్ర సౌఖ్యం కోసం పుత్రగనపతి వ్రతాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం కూడా ఈ వ్రతాన్ని దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తారు. దేవస్థానాన్ని అందుకు ముస్తాబు చేస్తున్నారు. ఈ సంవత్సరం ఉదయం స్వామివారికి గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ గణపతి అధర్వ శీర్ష ఉపనిషత్ లతో 108 లీటర్ల గోక్షీరాభిషేకం నిర్వహిస్తున్నారు. అనంతరం పూర్ణాహుతి ,సంతానార్థులైన దంపతులకు ప్రసాద వితరణ,సాయంత్రం సహస్రనామ గరిక పూజ శ్రీ వల్లభ గణపతి కళ్యాణం,తదితర పూజలు జరగ నున్నాయి. ఈ పుత్రగణపతి వ్రతంలో దంపతులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం ప్రధాన అర్చకులు ఘంట శాల మురళీ మోహన శర్మ తెలిపారు.

# కాకినాడ పట్టణంలో మైనర్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ పై డ్రోన్లతో స్పెషల్ డ్రైవ్ - 92 వాహనాలు సీజ్...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 22 :-"కాకినాడ పట్టణం లోని ట్రాఫిక్ అడ్డంకులు/అవరోధాలు నివారించాలనే ఉద్దేశంతో" డ్రోన్ కెమెరా ద్వారా ట్రాఫిక్ పర్యవేక్షణ కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ ది22.02.2025న గౌరవనీయులైన కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి .బిందు మాధవ్, ఐపిఎస్.,లి గారి ఆదేశాల మేరకు , కాకినాడ సడీపీవో , ఏ.ఎస్.పి శ్రీ దేవరాజ్ మనిష్ పాటిల్ ఐపీస్ ., పర్యవేక్షణ లో, కాకినాడ ట్రాఫిక్-1%డ%2 సి ఎల్ ఎస్ , న్ . రమేష్, డి . రామారావు మరియు ట్రాఫిక్ యస్.ఐ లు కాకినాడ మెయిన్ రోడ్ నందు ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనాదారులపైనా మరియు రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలపైనా "డ్రోన్ కెమెరా" ను ఉపయోగించి వినూత్నంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మొత్తం 92 కేసులను బుక్ చేయడం జరిగినది.

**వివరములు:**-1) మైనర్ డ్రైవింగ్ - 04
2) మాడిఫైడ్ సైలెన్సర్స్ - 53) రాంగ్ పార్కింగ్ -064) నో డ్రైవింగ్ లైసెన్స్ -065) సెల్ ఫోన్ డ్రైవింగ్ -316) ట్రిపుల్ రైడ్ -40మొత్తం =92 వాహనములు "డ్రోన్ కెమెరా" ద్వారా రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలను గుర్తించి, వాటిని టొయింగ్ వెహికల్ సహాయమంతో ట్రాఫిక్ 2 పోలీస్ స్టేషన్కు తరలించారు. డ్రోన్ కెమెరా ఉపయోగించి సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులను, ట్రిపుల్ డ్రైవింగ్ చేసిన వాహనదారులను గుర్తించి, సదరు వాహనాలను ట్రాఫిక్ 2 %ూా% కు తరలించి వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి సదరు వాహనాలకు %వ%-చలాన్ ఆప్ ద్వారా జారిమానాలు విధించడం జరిగినది."డ్రోన్ కెమెరా" ఉపయోగించడం ద్వారా ఎక్కడైనా ట్రాఫిక్ నకు అంతరాయం ఏర్పడిన గుర్తించిన వెంటనే సదరు ప్రదేశం వద్దకు సెక్టార్ ఆఫీసర్స్ కి వి.హెచ్.ఎఫ్ సెట్ ద్వారా తెలియపరచి అక్కడ ట్రాఫిక్ ను త్వరిత గతిన క్లియర్ చేయుటకు సహాయపడుతుంది.

# మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా కవలల దినోత్సవం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం) ఫిబ్రవరి 22..నిజం చెపుతాం న్యూస్..శనివారం అంతర్జాతీయ కవలల దినోత్సవం పురస్కరించుకుని మోడరన్ విద్యాసంస్థల్లో ఘనంగా కవలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో చదువుతున్న కవలలతో మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు ఆత్మీయంగా ముచ్చటించారు. అనంతరం రావు, వారిని అభినందన పూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ....సైన్స్ ప్రకారం ఆలస్యంగా జన్మించిన శిశువే వయసులో పెద్దగా పరిగణించాలన్నారు. కవలలు రూపంలోనే కాక అభిరుచులు, అలవాట్లు, ఆలోచన విధానంలో కూడా సారూప్యత కలిగి ఉండటం ఆసక్తిదాయకం అన్నారు.

# కరప మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరు





కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ కరప నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 22 :- కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ అఖండ మెజారిటీతో గెలిపించాలి కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)కరప మండలం వేములవాడ గ్రామంలో ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మద్దతుగా ప్రచారం కుడిపూడి సత్తిబాబు మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గంకోకో కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి కటంశెట్టి ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి 1వ బ్యాలెట్ పైన అమూల్య మైన ఓటును వేసి అఖండ మెజారిటీ తో గెలిపిం చాలని గ్రాడ్యుయేట్స్ ని కలిసి అభ్యర్థించటం జరిగింది. మొదటి ప్రాధాన్యత ఓటును శ్రీ పేరాబత్తుల రాజశేఖర్ మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమం కాకినాడ రూరల్ ఎన్నికల అబ్జర్వర్ నురుకుర్తి వెంకటేశ్వరరావు,కరప మండల డిసి చైర్మన్ పుణ్యమంతుల సత్యనారాయణ (పిజీ), కరప మండల అధ్యక్షుడు దేవు వెంకన్న, కరప మండలం మహిళా అధ్యక్షురాలు కోన వెంకటలక్ష్మి, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, మాజీ సర్పంచ్ పలిక సూరిబాబు, కరప మండలం మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, 50వ మాజీ కార్పొరేటర్ పలివెల్ల త్రిమూర్తులు, తోట కృష్ణ, మందరపు చిట్టిబాబు, కోలా సూర్య కుమారి, వాసంశెట్టి త్రిమూర్తులు, వాసంశెట్టి నారాయణరావు, శ్రీపాదం సత్తిబాబు, వాసంశెట్టి శ్రీను, పింకీ వరప్రసాద్, పుణ్యమంతుల వెంకటరమణ, పుణ్యమంతుల శ్రీను, అనుసూరి నాగేష్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులుగా ఎంపికై గౌరవం పొందాలి



**- మంత్రి నిమ్మల రామానాయుడు.**

నిజం చెబుతాం దినపత్రిక, భీమవరం జిల్లా. పాలకొల్లు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డీఎస్సీ శిక్షణ తరగతు లను మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికై గౌరవం పొందాలని అందుకు నిరంతరం ఏకాగ్రత తోచదివి విజేతలుగా నిలవాలని ఆయన కోరారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ శిక్షణ తరగతులను పొందుతున్న యువతీ, యువకులను, ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రాండ్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన, 20 మంది యువతీ, యువకులకు, వరుస బహుమతులు ఆయన అందజేశారు.

# రైల్వేలైన్ ఏర్పాటుపై శాసనమండలిలో ప్రస్తావిస్తా

**- ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఫిబ్రవరి:22చిలకలూరిపేటలో రైల్వేలైన్ అత్యవసరమని, ఈ దిశగా రానున్న శాసనమండలి సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ హామీ ఇచ్చారు. శనివారం రైల్వే లైన్ సాధన సమితి ఆధ్వర్యంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌ను కలసి చిలకలూరిపేట రైల్వే లైన్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ స్పందిస్తూ ఈ ప్రాంతానికి రైల్వేలైను ఏర్పాటు చేయాలని గతం నుంచి ఎన్నో ప్రయత్నాలు కొనసాగాయని, దశాబ్దాల కిందటే నాటి చిలకలూరిపేట ఎమ్మెల్యే గా ఉన్న స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య నాటి గుంటూరు ఎంపీ ఆచార్య ఎన్జీ రంగా దృష్టికి రైల్వే ఆవశ్యకత తీసుకువెళ్లారని గుర్తు చేశారు.రైల్వేలైన్ వల్ల చిలకలూరిపేటతో పాటు పరిసర ప్రాంత



ప్రజలకు బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. చిలకలూరిపేటలోని స్పిన్నింగ్ మిల్లులు, పొగాకు పరిశ్రమ, బాపట్ల జిల్లా పర్చూరు, మార్టూరు గ్రానైట్ పరిశ్రమల నుంచి ఎగుమతులు, దిగుమతులు ఆయ్యే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. స్థానికంగా ఉన్న స్పిన్నింగ్, ఆయిల్ మిల్లులు తమ సరుకులను దూరప్రాంతాలకు రవాణా చేయడానికి ఏటా సుమారు రూ. 100 కోట్లు పైబడి వెచ్చిస్తున్నరని, స్థానికంగా ఉన్న పలు పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు ఇతరా రాష్ట్రాలకు చెందిన వారే. వారి ప్రయాణ సౌకర్యానికి రైల్వేలైను ఎంతో ఆవసరమని తెలిపారు. దీంతో పాటు పర్యాటక రంగం ఆభివృద్ధి చెందుతున్న దృష్ట్యా కొండవీడు వంటి చారిత్రక ప్రదేశాలకు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు చేరుకోవడానికి ప్రయాణం సౌకర్యంగా ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్‌మాదిగ, ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు షేక్ బాజి, జనక్రాంతి పార్టీ నాయకులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న ఎమ్మెల్సీ ప్రచారం



కాకినాడ, ఫిబ్రవరి 22 (నిజం ప్రతినిధి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రాడ్యుట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు ఒకటో నెంబర్ మీద ఓటు వేయవలసిందిగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ పిలుపునిచ్చారు. శనివారం కాకినాడ పిఆర్ కాలేజీలో ఎమ్మెల్సీ ఓటు వేయాలని గ్రాడ్యుయేట్లును అభ్యర్థించారు. పాంప్లెట్లు పంపిణీ చేసిన కూటమి అభ్యర్థికి పేరాబత్తుల రాజశేఖర్ గారు విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రత్తిపాటి ఆదేశాలతో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాకు ఓటు వేయాలని విస్తృత ప్రచారం

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఫిబ్రవరి:22చిలకలూరిపేట :స్నేహశీలి, మృదుస్వభావి, మనందరి వాడు అయినా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఇచ్చిన పిలుపు మేరకు . పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి పార్టీల నాయకులు నేడు నాడు కూటమి పార్టీల నాయకులు, కృష్ణవేణి స్కూల్ క్యాంపస్ లు,మోడరన్ ,బ్రిలియంట్ ,విజ్ఞాన్ విహార్ తదితర ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు వారి అనుబంధ వర్గాల వారినీ కలిసి, ఈనెల 27వ తేదీన జరిగే ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఆ సందర్భంగా కూటమి పార్టీల నేతలు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శాసన మండలి లో కూడా మనకు బలం ఉండాలని,విద్యార్థి దశ నుంచే విద్యార్థుల సమస్యలపట్ల అవగాహన అనుభవం పోరాట తత్వం కలిగిన సీనియర్ రాజకీయ నాయకులు మాజీ సాంకేతిక శాఖ మంత్రి విద్యావేత్త విలువలతో కూడిన రాజకీయాలను, మన సంస్కృతి సాంప్రదాయాలు రైతంగా సమస్యల పట్ల పూర్తి అంకితభావం కలిగిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను శాసన మండలికి పంపించేందుకు మనమందరం సన్నద్ధం కావాలని, తెలుగుదేశం, జనసేన, బిజెపి, బలపరిచిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేసేందుకు పట్టభద్రులు



సానుకూలంగా ఉన్నారని, గత ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని, న్యాయ వ్యవస్థల్ని కూడా తప్పుదారి పట్టించి, రాజ్యాంగం కల్పించిన హక్కులనుకాల రాసిందని మండిపడ్డారు, న్యాయ వ్యవస్థలో కూడా అనేక మార్పులు రావలసిన అవసరం ఉందని ఇవన్నీ సాధ్యపడాలంటే విలువలతో కూడిన వ్యక్తులను మండలికి ఎంపికైనప్పుడే సాధ్యపడుతుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి విజ్ఞులైన పట్టబద్రులు న్యాయవాదులు డాక్టర్స్ఉపాధ్యాయులు,పారిశ్రామికవేత్తలు మంచి ఆలోచన చేసి సమాజ హితం కోరే సాంప్రదాయతర రాజకీయ నాయకులను ఓటు వేసి మద్దతు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి,తాటి పర్తి జయరామిరెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు.మక్కెనా నరసింహారావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్ ఎస్, సుభాని,పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్ధు మాల రవి,గోగినేని నాగేశ్వరావు, తుబాటి శ్రీ హరి,జన సేన నాయకులు,మునిర్, భాషా, సుభాని,టీడీపి నాయకులు అరే మల్లి,శిరీష్, తదితరులు పాల్గొన్నారు

# వాగ్దేవి కళాశాలల వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే డా"చదలవాడా అరవింద్ బాబు




చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఫిబ్రవరి:22 నరసరావుపేట పట్టణంలో మెగా కన్వెన్షన్ హాల్ నందు వాగ్దేవి జూనియర్ కళాశాల 13 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా"చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యంను మరియు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేసారు విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుకొని పెద్ద స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు కళాశాలకు రాష్టానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు అనంతరం రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ నరసరావుపేట పరిశీలికులు మన్నవ మోహన కృష్ణ తో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఈ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు

# మచిలీపట్నం లో తొలగిస్తున్న అక్రమ కట్టడాలు..

మచిలీపట్నం,ఫిబ్రవరి22,నిజం కృష్ణా జిల్లా బ్యూరో కృష్ణాజిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో పలు రహదారుల వెంబడి ఉన్న అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు తొలగిస్తున్నారు.గత రెండురోజులుగా ఈ అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించే పనులు చేపట్టారు.పట్టణంలోని ప్రధాన కూడళ్ళ వెంబడి ఇటీవల కాలంలో పెద్ద సంఖ్యలో చిరు వ్యాపారాలు చేసుకొనే వాళ్ళు బడ్డీ కోట్లను ఏర్పాటు చేసుకున్నారు.దీనికారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తూ తున్నాయి.అంతే కాకుండా కొందరు షాపు యజమానులు తమ వ్యాపారాలు కోసం డ్రైనేజీలు పై పెద్ద ఎత్తున కాంక్రీట్ ర్యాంపులు ఏర్పాటు చేసుకొని వాటిపై సైతం వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.దానిఫలితంగా వినియోగదారులు రోడ్లపై తమ వాహనాలను పార్కింగ్ చేసుకొంటున్నారు.ఇదికూడా ట్రాఫిక్ సమస్యకు దారితీస్తోంది.అంతేకాకుండా డ్రైనేజీలు శుభ్రం చేసేందుకు సైతం వీలు కావటంలేదు.వీటన్నిటినీ దృష్టిలో వుంచుకొని మున్సిపల్ అధికారులు ప్రధాన రోడ్ల వెంబడి ఉన్న అక్రమ కట్టడాలను తొలగించే పని చేపట్టారు.ముందుగా వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేసారు.స్వచ్ఛందంగా తమ అక్రమాలను తొలగించుకోవాలని కోరారు.ఐతే పెద్దగా స్పందన లేకపోవటంతో కమీషనర్ బాపిరాజు పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది అక్రమ కట్టడాలను తొలగించే పని



చేపట్టారు.పోలీస్ శాఖ సహకారంతో గత రెండురోజులుగా అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు.అందుకు జేబిసి లను సైతం ఉపయోగిస్తున్నారు.ఐతే అక్రమ నిర్మాణాలను తొలగించే సమయంలో కొందరు చిరు వ్యాపారస్తులు మున్సిపల్ అధికారులతో వాగ్వివాదానికి దిగుతున్నారు.ఎన్నో సంవత్స రాలు గా వ్యాపారాలు చేసుకుంటున్నామని,దీని పైననే తాము ఆధార పడి జీవిస్తున్నామని,తొలగిస్తే తాము బతికేది ఎలా అని ఆందోళన వ్యక్తం చేసారు.ఐతే చట్ట ప్రకారమే ఆక్రమణలు తొలగిస్తున్నామని కమీషనర్ బాపిరాజు



స్పష్టం చేశారు.మరికొన్ని రోజులు పాటు పట్టణంలోని ఆక్రమణలను తొలగిస్తామని చెప్పారు.ఐతే ప్రస్తుతం కొనసాగుతున్న అక్రమ కట్టడాల కూల్చివేతలు పై ప్రజలు ఆసక్తిగా చర్చించు కుంటున్నారు.

# ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాసులు కలిసిన జయ జయ సాయి ట్రస్ట్ ప్రెసిడెంట్





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఫిబ్రవరి:22 గుంటూరులో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ గౌరవనీయులు పెద్దలు డాక్టర్ ఎన్. వి సుందరాచారి గారిని, గుంటూరు జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాసులు గారిని మర్యాదపూర్వకంగా కలిసి షిరిడి నుండి తెచ్చిన బాబా వస్త్రములతో వారిని సత్కరించి వారికి బాబా గారి చిత్రపటమును అందజేయడం జరిగింది అనంతరం ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలను వారికి వివరించడం జరిగింది, వారు ప్రచార మాధ్యమాల ద్వారా ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు పరిశీలిస్తున్నామని తెలియజేశారు ,ట్రస్ట్ సేవలకు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ పూసపాటి బాలాజీ, రిటైర్డ్ ఏపీ సిపిడిసిఎల్ జేఏవో సిద్ధి చిరంజీవి గారు పాల్గొన్నారు

# మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలి

**- డా.అడ్డాల**

కాకినాడ, ఫిబ్రవరి 22 (నిజం ప్రతినిధి):స్థానిక బీ స్ట్రాంగ్ ఫిట్నెస్ సెంటర్ లో ప్రపంచ యోగా దినోత్సవం సంధర్భంగా కాకినాడ ఐడిఎ ఆధ్ర్యర్యంలో"ప్రపంచ యోగా దినోత్సవం సంధర్భంగాయోగ శిక్షకులు రాము మాస్టారు చే కాకినాడ ఐడిఎ సభ్యులు, విద్యార్థుల కు యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"యోగా యొక్క ఆరోగ్య ప్రయోజనాలు వేల సంవత్సరాలుగా మానవాళికి అందుతున్నాయని, యోగా అభ్యాసంలో శారీరక భంగిమలు, లోతైన శ్వాస మరియు ఏకాగ్రత ఉంటాయని, ఇవి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక మరియు భావోద్వేగ ప్రయోజనాలను అందిస్తాయని తెలిపారు.యోగాను సరిగ్గా అభ్యసించినప్పుడు, అది మన శరీర వ్యవస్థ కి సమతుల్యత మరియు ఆరోగ్యం మెరుగుపరచడంలో సహాయపడుతుందని కండరాల బలం ,రక్త ప్రసరణ, రోగనిరోధక శక్తిని పెంచుతుందని,రక్తపోటు నియంత్రణ, ఏకాగ్రత మరియు మంచి నిద్రను అందించడం వంటి ఆరోగ్య జీవితాన్ని అందిస్తుందని అన్నారు. ప్రతిరోజూ 15 నుండి 30 నిమిషాల యోగా సాధన చేయడం వల్ల ఒక వ్యక్తి దైనందిన జీవితంలో గణనీయమైన మెరుగుదల వస్తాయని శరీరం వంగి, కదులుతూ, కేంద్రీకృత పద్ధతిలో శ్వాసిస్తున్నప్పుడు, ఎక్కువ ఆక్సిజన్ ఉన్న రక్తం, శరీరం అంతటా ప్రవహించి గుండెకు తిరిగి వస్తుందని , ముఖ్యంగా చేతులు మరియు కాళ్ళు వంటి అంత్య భాగాలలో ప్రసరణ పెరిగి మనిషి




ఆరోగ్యకరమైన జీవనం కొనసాగిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి, డా నాగేంద్ర, డా. సిరాజ్,డా. పద్మావతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో వీల్ చైర్‌లో అట్టపెట్టెలు తరలింపు

**- అత్యవసర విభాగం వద్ద స్ట్రక్చర్ పై తీసుకెళ్తున్న బంధువులు.**
**- అదే తీరు.. రోగుల బేజారు**

కాకినాడ, ఫిబ్రవరి 22 (నిజం ప్రతినిధి):ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో వార్డులోని సామాగ్రిని తరలించేందుకు సిబ్బంది వీల్ చైర్లను వినియోగిస్తున్నారు. రోగులను తరలించేందుకు సరిపడా వీల్ చైర్లు లేకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాంటిది అందులో సామాగ్రి తరలించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. జగ్గంపేట పరిధి ముల్లి సాలకు చెందిన ఒక రోగి కాళ్లు చేతులు పనిచేయక శనివారం మధ్యాహ్నం జి జి హెచ్ అత్యవసర విభాగానికి వచ్చారు. ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగి బంధువులే స్ట్రక్చర్ పై వార్డుకు తరలించారు. సిబ్బంది కొరత కారణంగానే ఈ



పరిస్థితి నెలకుందిన వారు చెబుతున్నారు. సమస్యలు



చక్కదిద్దాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఊషు కేలో ఇండియా రాష్ట్ర స్థాయి పోటీల్లో పల్నాడు జిల్లా టీం హవా




**- జాతీయ స్థాయి పోటీలకు 6 మంది విద్యార్థినులు ఎంపిక**
**- కృష్ణా జిల్లా ఊషు అసోసియేషన్ కార్యదర్శి బత్తుల విక్రమ్ వెల్లడి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)ఫిబ్రవరి: 22విజయవాడ:- జాతీయ స్థాయి ఉమెన్స్ కేలో ఇండియా లీగ్ పోటీల్లో పల్నాడు జిల్లాకు చెందిన న్యూ షాఓలిన్ కుంగ్ ఫు అకాడమి విద్యార్థినులు పాల్గొని తమ సత్తా చాటారని, పలువురు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పల్నాడు జిల్లా ఊషు అసోసియేషన్ కార్యదర్శి బత్తుల విక్రమ్ తెలిపారు. శుక్రవారం రాజమహేంద్రవరంలో జరిగిన ఊషు కేలో ఇండియా రాష్ట్ర స్థాయి పోటీల్లో పల్నాడు జిల్లా విద్యార్థినులు 6గురు పాల్గొనగా వారిలో సబ్ జూనియర్, జూనియర్,కేటగిరీలకు సంబంధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటిన విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఊషు అసోసియేష రాష్ట్ర అధ్యక్షుడు ఎ.ఆదిశేషు, కార్యదర్శి బి.నరసింహరావు, ఉపాధ్యక్షుడు మోహన్ ముత్యాలరావు తదితరులు విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ జిల్లా కార్యదర్శి బోడ వెంకట్,అకాడమి ఇన్ స్ట్రాక్టర్ యమ్. దుర్గ ప్రసాద్ రాజమండ్రి కుంగ్ ఫు మాస్టర్ యమ్.నాగరాజు,అంబేద్కర్ కోన సీమా కార్యదర్శి సత్తి బాబు,కోలా మురళి. తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పూర్తయిన క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం




నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఫిబ్రవరి 22 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు వైద్య పరీక్షలు మరియు ఉచిత మందులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు బలభద్రపురగ్రామం మరియు పరిసర ప్రాంతాలలో ఎక్కువగా క్యాన్సర్ మహమ్మారి బారిన పడ్డవారు చాలామంది ఉన్నారు.ఈ విషయమై గ్రామ పెద్దలు, నాయకులు,యువత గ్రామ పంచాయతీ వారు సహకారంతోకాకినాడ " ట్రినిటీ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వారు ఆధ్వర్యంలోనల్లమిల్లి బుచ్చిరెడ్డి పర్యవేక్షణలో బలభద్రపురం దేవిసెంటర్, మిల్లు సోమిరెడ్డి కాంప్లెక్స్ వద్ద,రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఉచిత క్యాన్సర్ మెడికల్ క్యాంపు ఫిబ్రవరి 22 శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1వరకు నిర్వహించడం జరిగింది. బిక్కవోలు వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు ఎం అశోక్ ఆధ్వర్యంలో బలభద్రపుర గ్రామ ప్రజలు, పెద్దలు,నాయకులు,పంచాయతీ వారు మరియు దాతలు కొవ్వూరి సతీష్ రెడ్డి (ఎస్ ఆర్ కే గ్రూప్స్ అధినేత), పడాల సూరరెడ్డి (బరంపురం ),సబ్బేళ్ల పురుషోత్తం రెడ్డి, ద్వారంపూడి దుర్గారెడ్డి (రాముమేనల్లుడు)కర్రి వెంకట కృష్ణారెడ్డి (గురుభవాని)అబ్బాయి కర్రి శివ శంకర్ రెడ్డి సహకారంతో ఈ క్యాంప్ నందు డాక్టర్స్ రోగులను పరీక్షించి క్యాన్సర్ కి సంబందించిన,అవసరమైన అన్ని పరీక్షలు ఉచితంగా చేసి మందులు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సదా అవకాశాన్ని బలభద్రపురం మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ ఉపయోగించుకుని విజయవంతంగా పూర్తి చేయడంజరిగింది.

## బాపట్ల 14 వార్డులో షిరిడి సాయిబాబా దేవస్థానం 20వ వార్షికోత్సవంలో పాల్గొన్న జనసైనికుడు కారుమూరి ఆంజనేష్,



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల నియోజకవర్గం, కారుమూరి హనుమంతరావు కాలనీ 14వ వార్డులో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 20వ వార్షికోత్సవం లో ప్రత్యేక పూజలో పాల్గొని ,తదుపరి అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల జనసేన సీనియర్ నాయకులు కారుమూరి ఆంజనేష్ వారిసతీమణి అమూల్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, బాబా ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరి పైన ఉంటుందని ,ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ నిర్వాహకులు అభినందిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ప్రజలందరికీ, కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు

## వేసవిలో తాగు ,సాగు ,నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి



నేరేడుచర్ల ఫిబ్రవరి 22 నిజం చెపుతాం న్యూస్: వేసవిలో తాగునీటికి ఎద్దడి రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అధికారులకు విజ్ఞప్తి చేశారు శనివారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్లో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... గ్రామాలలో వేసవిలో నీటి సమస్యలు ఎదురైతే గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, తాగునీటికి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని బోర్ వెల్స్,చేతి పంపులు, మోటార్స్, సింగిల్ ఫేస్ మోటార్స్ లలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే రిపేర్ చేసి అందుబాటులో తీసుకురావాలని, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, గత వేసవిలో జరిగిన ఇబ్బందులను ఒకసారి సమీక్ష చేసుకోవాలని అనేక గిరిజనతండాల్లో పశువులకు తాగేందుకు నీళ్ళు లేక గత వేసవిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఫతేపురం,పెంచికల్ దిన్న, గ్రామాలకు బీ.టీ . లింకురోడ్డు నిర్మాణం చేపట్టాలి

**- పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్.**



నేరేడుచర్ల ఫిబ్రవరి ,22/ నిజం చెపుతాం న్యూస్: రూరల్.నేరేడుచర్ల మండల పరిధిలోని లింక్ రోడ్డు ఉన్న గ్రామాలకు ఫతేపురం, నుండి పెంచికల్ దిన్న, వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర ఉన్న లింకు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని పెంచికల దిన్న. మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం పెంచికల్ దిన నుండి ఫతేపురం వరకు ప్రజల రాకపోకల అవసరాల దృష్ట్యా జన్మభూమి పథకం ద్వారా మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికీ ప్రస్తుతం అది గుంతల మయంగా మారి వాహన రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉందని , ఫతేపురం నుండి పాఠశాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, పశు వైద్యశాలకు మరి ఇతర వ్యవసాయ అవసరాల నిమిత్తం తరచూ రాకపోకలు జరుగుతున్నప్పటికీ రోడ్డు పునర్నిర్మాణం చేపట్టకపోవడంతో వెళ్లే రాకపోకలు తీవ్ర అసౌకర్యంగా ఉన్నందున మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అనేక బీటీ రోడ్ల నిర్మాణాలు నియోజకవర్గంలో చేపడుతున్నందున ఈ రోడ్డు నిర్మాణము చేపట్టి ప్రజల అవసరాలు తీర్చాలని తెలిపారు.

## వసుదైక కుటుంబంతో మమతల దీపాలు వెలిగించిన పినాకిల్...







నేరేడుచర్ల: ఫిబ్రవరి 22 నిజం చెపుతాం న్యూస్: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో ని పినాకిల్ పాఠశాలలో వసుదైక కుటుంబం మాది, జగమంతా కుటుంబం మాది మరియు గ్రాండ్ పేరేంట్స్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నేటి బంధుత్వాలు నేడు తెగిన గాలిపటాలు భేషజాల సుడి గాలికి కొట్టుకు పోతున్న కాగితాలు ఆర్థిక సంబంధాల అడకత్తెరలో ముక్కలౌతున్న పోకచెక్కలుగా మారాయి. అందుకే హృదయం తో స్పందించి, మనసులో మదించి, ఆలోచనల అగ్ని కణం రగిలించి అక్షర లక్షలతో ముందుకు సాగుతున్నది పినాకిల్ పాఠశాల ఈ సందర్భంగా పినాకిల్ విద్యా సంస్థల అధినేత మదార్ సార్ మాట్లాడుతూ... అనుబంధాల లోగిలి, రక్త సంబంధాల వాకిలి, ప్రేమానురాగాల కౌగిలి మరియు మానవత్వానికి మనిషి జీవితానికి పేగుబంధానికి ప్రేమానురాగాలకి రక్తబంధానికి నిదర్శనం మన బంధుత్వాలు, కుటుంబ వ్యవస్థ రోజు రోజుకు నశించిపోతుందని అన్నారు. అందుకే రోజు రోజుకు ఓల్డ్ ఏజ్ హోం ల సంఖ్యలు పెరుగుతూ పోతున్నాయని, బాల్యం నుండే మార్పు రావాలి,బందాలు పెరగాలి, అమ్మమ్మ, నానమ్మ ల కథలు వినాలి, తాతయ్య నేర్పే మర్యాదలు నేర్పాలి,కుటుంబం లో ఉండే ఆనందం తెలపాలి, అది మనింటినుండే ప్రారంభం కావాలి, కలసి బోజనం చేసి, కలసి ముచ్చటించడం నేర్పాలి,ఉమ్మడి కుటుంబ వ్యవస్థను కాపాడాలన్నారు.అలాగే విద్యార్థి,విద్యార్థులు తమ ప్రతిభ తో సాంస్కృతిక కార్యక్రమాలను అలరించారు. అనంతరం తమ అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలను తము ఘనంగా సత్కరించారు. ఈ వసుదైక కుటుంబం కార్యక్రమంతో మళ్ళీ ప్రపంచానికి మన దేశం వసుదైక కుటుంబం అని చాటి చెబుదాం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, శ్రేయోభిలాషులు, పురప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ విలువలు తెలుసుకోవాలి



హుజూర్ నగర్ నిజం చెపుతాం న్యూస్ విద్యార్థులకు చిన్నతనం నుంచే కుటుంబ విలువలను తల్లిదండ్రులు తెలియజేయాలని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో శనివారం నిర్వహించిన ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రుల కాళ్లు కడిగి వాళ్ళ ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు కుటుంబ విలువలను తెలిసే విధంగా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. చదువుతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తున్న పాఠశాల యజమానియానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్ఉపాధ్యాయులు ప్రియాంకనాగేశ్వరరావు, సబీనారమాదేవి, సాజిదా, తేజస్వి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుడికి.. దేహశుద్ధి

తుంగతుర్తి ఫిబ్రవరి 23 నిజం చెపుతాం పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయుడే కీచక ఉపాధ్యాయుడిగా మారి పాఠశాల విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయిని దేయశుద్ధి చేసిన సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది.విశ్వసనీయ సమాచార మేరకు.. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామంలోని హైస్కూల్లో విద్యార్థులకు మ్యాస్ బోధిస్తున్న ఉపాధ్యాయుడే కీచకంగా మారి శుక్రవారం సాయంత్రం ఓ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి బూతులు తిట్టడంతో విద్యార్థిని ఫిర్యాదు మేరకు కుటుంబ సభ్యులు కోపోద్రిక్తులై పాఠశాల ఆవరణలోనే దేహ శుద్ధి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ విధంగా జరగడంతో గ్రామంలో గుసగుసలు జరుగుతున్నాయి. జరిగిన సంఘటన పట్ల జిల్లా పోలీస్ అధికారులు పూర్తిస్థాయిల విచారణ జరిపి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. జరిగిన సంఘటనపై స్థానిక ఎంఈఓ బోయిన లింగయ్యను వివరణ కోరగా, పాఠశాలలో గొడవ జరిగిందని నాకు తెలిసిందని దాటవేశారు.

## గురుకుల పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 23 నిజం చెపుతాం న్యూస్ 2024-25 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 23న స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల హుజూర్నగర్ లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ దున్న వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. దాదాపు 500 మంది విద్యార్థులను తమ పరీక్షా కేంద్రానికి కేటాయించినట్లు వివరించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులను గంట ముందుగా పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని తెలియజేశారు. పరీక్ష రాసే విద్యార్థులుప్యాడ్ బాల్ పాయింట్ పెనహాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష ఉంటుందని, పరీక్ష కేంద్రంలోఎలాంటి ఇబ్బందులుకలగకుండా జాగ్రత్తలుతీసుకుంటున్నట్లు వివరించారు

## గోపాలపురంశ్రీ ఆంజనేయ స్వామికి అభిషేకం కార్యక్రమం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 23 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం సందర్భంగా దేవాలయంలో అత్యధికంగా అన్నప్రాసనలు నిర్వహించినారు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన స్వామివారికి అరటి పండ్లను పులిహోర దద్ధోజనం ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఖబర్దార్ గుంటనక్క జగదీశ్వర్ రెడ్డి- రామిని హరీష్ డిమాండ్

జనగాం జిల్లా ఫిబ్రవరి 22 (నిజం చెప్తాను) ):జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశానికి పట్టణ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి సమ్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రామిని హరీష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.సూర్యాపేట ఎమ్మెల్యే మీరు మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు ఉమ్మడి నల్గొండ జిల్లాలో నువ్వు తప్ప అందరిని నల్గొండ ప్రజలు మీ పార్టీని తన్ని తరిమేసినారు అయినా నీవు అహంకారపూరిత మాటలు మాట్లాడుతున్నారు శాసనసభ్యులై ఉన్న నీవు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో మీ ఇండ్ల ముందు ధర్నా చేయడానికి అయినాముట్టడించడానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలం సిద్ధంగా ఉన్నాం. బిఆర్ఎస్ పార్టీ ప్లీనరి సమావేశంలో టిడిపి పార్టీ మరియు చంద్రబాబు కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేస్తూ,2009లో చంద్రబాబుని బ్రతిమిలాడి పొత్తు పెట్టుకొని హుజూర్నగర్ లో మీ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ప్రచారం చేసినప్పుడు గుర్తు రాలేదా తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల అభివృద్ధి కోరుకునే పార్టీ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చి తెలంగాణ ప్రజల మనోభావాలు



దెబ్బతీసినారు.ఏపీ మహారాష్ట్రలో రాష్ట్ర అధ్యక్షులను పెట్టి తెలంగాణ ప్రజల సొమ్మంతా అక్కడ ఖర్చుపెట్టిన విషయం తెలంగాణ ప్రజలు గమనించే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అందరిని తన్నితరిమేసి ఇళ్లలోకి పంపిన విషయం గుర్తు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ మరొక్కసారి టిడిపి గురించి మా నాయకులు చంద్రబాబు గురించి మాట్లాడితే మీఇండ్ల ముందు ధర్నా చేయడానికైనతెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వెనక్కి పోయే సవాలు లేదని డిమాండ్ చేశారు.కార్యక్రమంలోజేరుపోతుల.కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ఎల్లేష్ మైనార్టీ నాయకులు ఎండి ఇక్బాల్ దేవునూరి సంపత్ గూగులోత్ కనకరాజు ఎండి యాకూబ్ పాషా తేజావత్ అజయ్ పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 22 (నిజం చెబుతాం)ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ఉప్పల్ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాధి ముభారాక్ చెక్కులను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు



తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతా పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత ఈ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 22 (నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్లో స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సెంట్రల్ యూనివర్సిటీ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ తార్నాక క్యాంపస్ పిల్లలతో ప్రొఫెసర్ రాజు నాయక్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్ ఆదర్శనగర్ లో స్వచ్ఛత ఈ సేవ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు ఆదర్శనగర్ లోని పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది క్యాంపస్ విద్యార్థుల తో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఏ ఎం హెచ్ ఓ రంజిత్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునే సోషల్ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలని ఇంటికి వచ్చే చెత్త సేకరణ రిక్షాకి ఇంటిలోని చెత్తని అందజేయాలని పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా చెత్త వేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కొనియాడారు. అనంతరం ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ హరిబండి లక్ష్మి ,ప్రొఫెసర్ రాజు నాయక్ రాజ్ కుమార్ ని వారి విద్యార్థులను వారు చేసే సేవా




కార్యక్రమాలు అభినందనీయమని కొని ఆడారు. అనంతరం ప్రొఫెసర్ రాజు నాయక్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కలిసి మా యూనివర్సిటీ విద్యార్థులు ఇటువంటి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని చేసే అవకాశాన్ని కల్పించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ మరి చిల్కానగర్ డివిజన్ పేద ప్రజల నివసించే ప్రాంతమని కార్పొరేటర్ తెలిపిన వెంటనే మరి కచ్చితంగా మా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్



యూనివర్సిటీ తరపున సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరకు మా వంతు సహకారం ఉంటాదని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, విబీ నరసింహ, బొల్లెమ్ లక్ష్మణ్, శ్యామ్, సంతోష్ ,శానిటేషన్ ఎస్ఎఫ్ఏలు జవాన్లు సిబ్బంది బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బ్లాక్ చైన్ టెక్నాలజీ పై వర్క్ షాప్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 22 (నిజం చెబుతాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో కామర్స్ కంప్యూటర్ సైన్స్ విభాగాలు సంయుక్తంగా " బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, వెబ్ 3.0" అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, కామర్స్ సహ ఆచార్యులు డా. సత్యనారాయణ కంప్యూటర్ సైన్స్ సహాయాచార్యులు డా.ఎస్ యమున కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంకి బ్లాక్ చెయిన్ కన్సల్టెంట్ మధుబాబు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. మొదటి సెషన్ లో బ్లాక్ చెయిన్ టెక్నాలజీ పనితీరుని వివరించి, లక్షణాలు, ప్రయోజనాలు, వివిధ రంగాలలో వాని అనువర్తనాలను వివరంగా తెలిపారు. బ్యాంకింగ్, ఆరోగ్య, సైబర్ సాంకేతిక భద్రత, రిజిస్ట్రేషన్లు, బీమా రంగాలలో విస్తృతమౌతున్న వీటి వినియోగాన్ని వివరించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్ లో వివిధ దశలుగా అభివృద్ధి చెందిన వెబ్ సాంకేతికతని (వెబ్ 3.0), వివిధ రకాల క్రిప్టోకరెన్సీల లక్షణాలు, ఉపయోగాలు, జాగ్రత్తలు వంటి అంశాలను కూలంకషంగా వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, అధ్యాపకులు డా.వి.చంద్రకళ, డా.జి.తిరుపతయ్య, పాండురంగం, డా.ఎన్ రాజశ్రీ, జె.విశ్వనాథ్ కుమార్,పి.విజయ్ కుమార్, డా.ఆర్.చంద్రసాగర్, పి. వెంకటేశ్వర్లు, మమత తదితరులు హాజరయ్యారు.

# జిల్లా అధికారులతో ఉపాధి హామీ పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల, ఫిబ్రవరి 22 (నిజం చెపుతాం). శనివారం రోజున జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవో ఎంపీఓ ఏపీవో లు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఆయా మండల వారీగా ఉపాధి హామీ కూలీల పెంపు సమ్మర్ యాక్షన్ ప్లాన్ , ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పెంపు కోసం ఒక్కొక్క గ్రామంలో 50 మందికి తక్కువ కాకుండా ఉపాధి హామీ కూలీలను పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు.ఈజీఎస్ పనులపై ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని వెళ్లాలని ఎంపీఓలకు ఆదేశించారు.మార్చి నెల 10 తేదీ వరకు ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు.వేసవికాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి ఒక్క గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో త్రాగునీరు అందించే చేతిపంపులు త్రీఫేస్ టూ పేస్ మోటర్లు రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని



తెలిపారు.నర్సరీలు సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్ని నర్సరీలలో రిజిస్టర్లను పక్కాగా నమోదు చేయాలని అన్నారు.వేసవికాలం నేపథ్యంలో మొక్కలు ఎండిపోకుండా నీటి సదుపాయం కల్పించి మొక్కలను సంరక్షించాలని నర్సరీలో ఉపాధి హామీ కూలీలకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని అన్నారు.జిల్లాలో పెండింగ్ ఉన్న ట్రేడ్ లైసెన్స్ గడువు



ముగిసినా వాటిని రెన్యువల్ చెయ్యాలని అలాగే జిల్లాలో పెండింగ్ ఉన్న 12 సెల్ టవర్ దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ , రఘు వరుణ్ , డిపిఓ, మధన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో వీణ విభావరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 22 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ వాగ్దేవి కళా సమితి వారు "వీణ విభావరి " ని అందించారు. సుబ్బలక్ష్మి , సత్యమని, నెల్లుట్ల ఆండాళ్ శ్రవణ్ కుమార్, వడ్లమాని సుధా, జ్యోతి తులసి,




వంగిపురం విద్యారాణి,బొమ్మకంటి అశ్విన్ కుమార్ లు వీణ పై మాతేయ్ మలయధ్వజ,మహా గణపతిమ్, సరస్వతి నమోస్తుతే,ఉపచారము భైరవి రూపక తాళం, ఎందరో మహానుభావులు, నిధి చాల సుఖమా, నగుమోము, ధనశ్రీ తిల్లాన, అదిగో అల్లదిగో కీర్తనలను వీణ పై పలికించారు. వీరికి మృదంగం పై శ్రీ విద్యాసాగర్, గతం పై రవి కుమార్ సహకరించారు.

# జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

నిర్మల్ జిల్లా బ్యూరో ప్రతినిధి న్యూస్. 22 ఫిబ్రవరి25( నిజం చెపుతాం )నిర్మల్ మండలంలోని అనంతపేట్, ముజ్గి గ్రామాలలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారాన్ని చేసిన నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, నిర్మల్ మండల ఎంపీపీ కోరిపెల్లి రామేశ్వర్ రెడ్డి



గారు, మాజీ ఎంపీపీ సాధ సుదర్శన్, వైస్ ఎంపీపీ గాండ్ల విలాస్, సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, అనంతరం కుంట వేణుగోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని మరి ఇంకెన్నో అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగుతు రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయటకు తీస్తున్నార అన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

**- డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుశ్రీ.**
**- విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి శ్రీ**
**- మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి శ్రీ..**

%నిర్మల్ జిల్లా బ్యూరో ప్రతినిధి న్యూస్ 22 ఫిబ్రవరి25( నిజం చెపుతాం )ఈ నెల 27 నా జరగబోయే పట్టభద్రుల ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతు ఈ రోజు ఉదయం రాష్ట్ర విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ,మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి ,నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు తో కలిసి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ,ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఉదయం ప్రచారం చేసారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాసేపు వాకింగ్ చేసారు.కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పక్షపాతి అని ఏళ్ల వేళలా ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఆలోచించే పార్టీ అని గుర్తుచేశారు.గత ప్రభుత్వం 317 ఆర్టికల్ తెచ్చి ఉద్యోగులను సమస్యలకు గురిచేసిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజారంజక పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 56000 ఉద్యోగాలు ఇచ్చిందని అన్నారు నిరుద్యోగులు ,టీచర్ లు



పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కరీంనగర్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిచెందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపనిచ్చారు. ఇందులో మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి,పట్టణ అధ్యక్షులు నందేడపు చిన్ను,ఏఎంసీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి,యువజన విద్యార్థి సంఘం అధ్యక్షులు సమర సింహ రెడ్డి,ఎంబడి రాకేష్ ,కొండ శ్రీనివాస్ ,గంగోని భూరాజ్,మాజీ కౌన్సిలర్ తోట నర్సయ్య ,మొహమ్మద్ రఫీ,కాంగ్రెస్ నాయకులు గాజుల రవి కుమార్,కొంతం గణేష్ ,గజేందర్ ,జిషాన్ అలీ ,అడ్ప శ్రీకాంత్ ,లకలక్మ సతీష్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగర్ గ్రామర్ స్కూల్లో విద్యార్థి ఆత్మహత్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 22 (నిజం చెబుతాం)బోడుప్పల్, ద్వారాకపురి కాలనీలో ఉండే ధర్మారెడ్డి సంగీత దంపతులకు ఇద్దరు కుమారులు . పెద్ద కుమారుడు బీటెక్ చదువుతున్నాడు. రెండో కుమారుడు సంగారెడ్డి న్యూ భరత్ నగర్ సాగర్ గ్రామర్ స్కూల్లో 8 వ తరగతి చదువుతున్నాడు, పిటి సార్ ఆంజనేయులు వేధింపుల కారణంగానే స్కూలు నాలుగు అంతస్తుల బిల్డింగ్ టెర్రస్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు, బిల్డింగ్ పై



నుండి విద్యార్థి పడడంతో స్థానికంగా ఉండే ప్రైవేట్ హాస్పటల్ తరలించారు అప్పటికే విద్యార్థి మరణించినట్లుగా వైద్యులు తెలిపారు, స్కూల్ వద్దకు చేరుకున్న పోలీసులు బాడీని గాంధీ ఆసుపత్రికి తరలించారు, కేసు దర్యాప్తు చేస్తున్నారు, ఎంఈఓ మాట్లాడుతూ ఇట్టి సంఘటన చాలా బాధాకరము ఈ విషయంపై కేసు ఫైల్ చేయాలని పోలీసులకు పురమయిస్తానని అన్నారు అనంతరం స్కూల్ బిల్డింగ్ కి సీజ్ చేస్తామన్నారు అక్కడికి చేరుకున్న విద్యార్థి సంఘాలు, విద్యార్థి తల్లిదండ్రులు బంధువులు ధర్నాలు చేసి న్యాయం చేయాలని కోరారు,

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి

### -తెలంగాణ విత్తన శుద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి.

లక్ష్మణ్ చందా ప్రతినిధి న్యూస్ 22 ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం )ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూటుకూరి నరేందర్ రెడ్డి నీ గెలిపించాలని తెలంగాణ విత్తన శుద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి తెలిపారు. లక్ష్మణ్ చందా మండలంలో కనకాపూర్ గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రంలో మార్పు రావాలని కోరుకోవడంతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది అని తెలిపారు. రేవంత్ ప్రభుత్వంఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించడంతోపాటు, 55 వేల ఉద్యోగ భర్తీలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. టీచర్లకు ప్రమోషన్లు కల్పించడంతోపాటు మెగా డీఎస్సీ నిర్వహించి పదివేల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇంకా నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉంటుందని, వారి సమస్యలు తీర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో 20వ తారీకు వరకు ఉద్యోగులకు జీతాలు వచ్చేవని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి వారంలోనే జీతాలు ఉద్యోగుల పడుతున్నాయని ఆయన తెలిపారు. ఈనెల 27న జరిగే పట్టబద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి వేసి భారీ సంఖ్యలో మెజార్టీ రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సోమురాంరెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, మాజి ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, మాజీజెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్, డైరెక్టర్ సురేష్, సమ్మెట రవి, మాజీ సర్పంచ్ మేకల రాజేందర్, ప్రతాప్ రెడ్డి , గ్రామ అధ్యక్షుడు నైనం రాకేష్, రేణి రాజు, ప్రమోద్, మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మండల బీసీ ప్రెసిడెంట్ వినేష్, శేఖర్ రెడ్డి, అజ్గర్, సుభాష్, భీమేష్, రాజేశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాదకరంగా... విద్యుత్ తీగలు





లక్ష్మణచంద ప్రతినిధి న్యూస్ 22 ఫిబ్రవరి25( నిజం చెపుతాం ) మండలంలోని రాచాపూర్ గ్రామ సరిహద్దు గల ఒక తోటలో కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు గ్రామస్తులకు ప్రమాదకరంగా మారాయి. చేతులెత్తి తే తగిలే విద్యుత్ తీగల తో వారికి ప్రాణ పాయం పొంచి ఉంది. కేవలం ఐదు అడుగుల ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. కిందికి వేలాడుతున్న వైర్లను సరి చేయాలని కోరిన అధికారులు స్పందించడం లేదని రైతులంటున్నారు. ఈ తీగలను సరి చేయడానికి వర్షాకాలం నుండి అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సరి చేయడం లేదంటున్నారు రైతులు. ప్రాణాలు పోయిన తర్వాత సరి చేస్తారా? అని ఆగ్రహిస్తున్నారు రైతులు.

# ఆ భూములపై కన్నేసిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి




మాడ్గుల ఫిబ్రవరి 22 ( నిజం చెపుతాం)):మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామ రెవెన్యూ పరిధిలోని ఫిరోజ్ నగర్ గ్రామపంచాయతీలో ఉన్న వివాదాస్పద భూములపై హైదరాబాదుకు చెందిన ఓ బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి కన్నేసినట్టు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.ఫిరోజ్ నగర్ గ్రామంలో రంగనాయకమ్మ పేరు మీద ఉన్న వ్యవసాయ భూమికి మేమే వారసులం అంటూ ఓ దొర ఆధీనంలో ఉన్న 180 ఎకరాల వివాదాస్పద భూమిపై గ్రామంలోని కొంతమందికి ఆ దొరకు యుద్ధం జరుగుతున్న విషయం విధితమే.అసలు రంగనాయకమ్మ ఎవరు? ఆ రంగనాయకమ్మకు ఆ దొరకు ఉన్న సంబంధం ఏమిటి? ఆ దొర రంగనాయకమ్మకు వారసుడు ఎలా అయితాడని ఉత్కంఠ నెలకొన్నది.అలాంటి వివాదాస్పద భూమిపై హైదరాబాద్ కు చెందిన ఓ బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి కన్నేసి గత సంవత్సర కాలం నుండి ఆ గ్రామంలో కొంతమంది బోగస్ రైతులను సృష్టించి వారి పేర మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆ భూమిపై పైరవీలు చేస్తున్నట్టు ఆ బడా రియల్ ఎస్టేట్ వ్యాపారిపై విమర్శలు వెలువెత్తుతున్న.ఆ భూమిపై గత సంవత్సర క్రితం ఆర్డిఓ 145 సెక్షన్ విధించడంతో ఆ గ్రామంలో ప్రశాంతత వాతావరణం నెలకొన్నట్టు గ్రామస్తులు కొంతమంది తెలిపారు.ఆ భూమిపై గత వారం రోజుల క్రితం 145 సెక్షన్ ఎత్తివేయడంతో గ్రామంలో మళ్లీ అలజడులు అయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు అక్కడక్కడ గుసగుసలాడుతున్నట్టు విశ్వాసనీయ సమాచారం.ఆ భూముల పూర్తి ఆధారాలతో మరో కథనంతో పాఠకుల ముందుకు.

# ప్రణాళికాబద్ధంగా గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి...

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 ( నిజం చెపుతాం ) : – ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి. గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 83.80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంకుస్థాపన చేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 83.80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు గౌరవ పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు శ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.మొదటగా గుల్మోహర్ పార్క్ కాలనీ లో రూ.14.80 లక్షలతో సీసీ రోడ్లు, నేతాజీ నగర్ కాలనీ లో రూ.20.00 లక్షలతో సీసీ రోడ్లు,గోపనపల్లి లో గల సిపిఆర్ బెల్లా విస్టా నుండి నల్లగండ్ల మెయిన్ రోడ్డు వరకు రూ.49.00 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు..సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది.అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని కోరారు .ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు , మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# కొవ్వొత్తుల తో నిరసన వ్యక్తం...

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 ( నిజం చెపుతాం ) : – అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి.. పత్తి బాషా శివ...మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ కాలనీ వాస్తవ్యులైన నడిగడ్డ తాండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాటి వేణు జనరల్ సెక్రెటరీ పత్తి భాషా శివ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం యాదగిరి మండలం గురుమిట్టల్ ఇంద్ర నగర్ కాలనీ లో నివసిస్తున్న బేడ బుడగ జంగాల మహిళలపై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవాస్త ఎల్లప్ప. లక్ష్మి కూతురైన శమమ్మ వయస్సు 15 సంవత్సరాలు సిరిగిరి భీమప్ప. ఎల్లమ్మ కూతురైన సాయమ్మ వయసు 20 సంవత్సరాలు. వీరి వృత్తి రీత్యా ప్రతిరోజు చిత్తు కాగితాలు ప్లాస్టిక్ బాటిల్స్ ఏరు కొంటూ జీవనం కొనసాగిస్తున్నారని. జీవనాధారం కొరకు ప్రతిరోజు పోయే విధంగా ఇద్దరు



ఆడపిల్లలు వెళ్లిన చోట ఆరుగురు మృగాలు వీరిని చెట్లపొదల్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేసి హత్య చేసి చెరువులో పడవేసి పరారయ్యారు ఇప్పటికీ పది రోజులు అవుతున్న కర్ణాటక ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని వెంటనే దుండగులను అరెస్టు చేసి ఎన్కౌంటర్ లేదా ఉరి శిక్ష తీయాలని బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు రాష్ట్ర జనరల్ సెక్రటరీ పత్తి భాషా శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో కప్పెర జంగయ్య, కడమంచి సంపత్, కళ్లెం ఫకీర్, కడమంచి నరేష్ ,కళ్లెం భాస్కర్, కుమారి యాదగిరి ,కళ్లెం గురప్ప, కడమంచి రాములు, వానరాశి అఖిల్ ,సిరిపాటి ప్రశాంత్, తూర్పాటి మచ్చ గిరి, కడమంచి నాగార్జున్, రేవెల్లె రాంబాబు, కళ్లెం మచ్చగిరి,కళ్లెం బాబు, కళ్లెం శోభన్ బాబు, చల్లా ప్రభాస్,కడమంచి సంపత్, కడమంచి శివ, వేముల రమేష్ ,చల్లా నవీన్ ,కొండపల్లి సాయి, కడమంచి సుమంత్,కొండపల్లి సమ్మయ్య ,మోతే సంపత్, చాలా యాకమ్మ ,పత్తి లావణ్య, పస్తం అంజమ్మ ,కళ్లెం బాబు, దుదుకూరి నరసింహ ,దుద్దుకూరి ప్రకాష్, పొన్నగంటి నాగార్జున,సిరువాటి ఎల్లప్ప, చల్లా మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ కౌన్సిల్ కౌన్సిల్ మెంబర్ గా బొంతు శ్రీదేవి యాదవ్



.శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 ( నిజం చెపుతాం ) : – చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పోటీ చేసి ఏకగ్రీవంగా జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నుకోబడ్డ బొంతు శ్రీదేవి యాదవ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్.

# ప్రతి ఒక్కరు చికెన్ తినాలి కే బి ఎన్ చికెన్ యాజమాని - ఖలీల్




శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 ( నిజం చెపుతాం ) : – కొండాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ హఫీస్ పెట్ మెయిన్ రోడ్ లో వెన్ కబ్ చికెన్ వారు ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు కార్యక్రమంలో కేబీఎన్ చికెన్ యాజమాని ఖలీల్ పాల్గొని మాట్లాడుతూ . చికెన్ తినకూడదని దుష్ప్రచారం చేస్తున్నారని తద్వారా పౌల్ట్రీ రైతులకు డీలర్లకు డిస్ట్రిబ్యూటర్లకు కార్మికులకు చికెన్ షాపు వారికి ఎంతో అన్యాయం జరుగుతుందని చికెన్ 70 నుండి 90% ఉడికించిన చికెన్ లో ఎలాంటి వైరస్ ఉండదని ఇది ప్రజలు గమనించాలని సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లలో వచ్చే వదంతాలు నమ్మొద్దని ఆయన అన్నారు.

# ప్రజలు,ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక యాప్

### - జనసేన పార్టీ ఇంచార్జి కే.మాధవరెడ్డి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 ( నిజం చెపుతాం ) : – తమ చేతిలో ఉన్న స్మార్ట్ ఫోన్ సాయంతోనే ప్రజలు వారి సమస్యలపై తమకు పిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంచార్జి కే.మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఇంచార్జ్ మాధవ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి మాధవ రెడ్డి పేరుతో ప్రత్యేక యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ప్రజలు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, జనసేన టీమ్‌తో నేరుగా సంప్రదించవచ్చని, తమ సమస్యలను తెలియజేసి, అవి జనసేన కోర్ టీమ్‌కు నేరుగా చేరేలా చేయవచ్చని



మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వులిసి శ్రీనివాసరావు ,హాఫీస్పేట్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ కుమార్ కొండాపూర్ డివిజన్ అధ్యక్షులుసుధాకర్, కోఆర్డినేషన్,శ్రవణ్ కుమార్,రవి తేజ, పాల్గొన్నారు.

# దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు

మాడ్గుల ఫిబ్రవరి 22 (నిజం చెపుతాం): నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వసంతాపూర్ గ్రామంలో ఉన్న అల్లాజి బాబా దర్గాను రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, టియుడబ్ల్యూజే (143) సభ్యులు గోసుల వెంకటేష్, కలకొండ మహేందర్ ఉర్సు సందర్భంగా దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సుభిక్షంగా,సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో ప్రజలంతా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆ అల్లాజి బాబా దర్గాలోని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన సందర్భంగా ఆయన వేడుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ పీఎస్ పరిధిలో వ్యక్తి దారుణ హత్య.. అసలు కారణం ఏంటి...



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22( నిజం చెపుతాం ) : – చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ప్రాథమిక సమాచారం మేరకు చందానగర్ గోపి నగర్ లో నివాసం ఉంటున్న నజీర్ (28)ని శుక్రవారం రాత్రి మాట్లాడేది ఉందని తీసుకుపోయారు నలుగురు స్నేహితులు..నజీర్ ను అర్ధరాత్రి 12 గంటల సమయంలో తీవ్ర గాయాలతో కొండాపూర్ ఏరియా హస్పిటల్ కు తీసుకువచ్చారు. అతన్ని పరీక్షించిన వైద్య సిబ్బంది అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. మృతుడు నజీర్ ఒంటి పై గాయాలు ఉండడంతో అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్నేహితులను అదుపులోకి తీసుకున్న చందానగర్ పోలీసులు విచారణ చేపట్టారు.వీరి మధ్య పాత కక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గంట్లవెల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఇంచార్జ్ సుజాత బారువ సహకారంతో ప్రొజెక్టర్ ప్రింటర్ల బహుకరణ





**- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి మనోహర్**

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 22 గంట్లవెల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు బుద్దాస్ లైట్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ ఛాప్టర్ అధ్యక్షురాలు వెనెరబుల్ ఉమాక్య మాతాజీ ప్రొజెక్టర్ మరియు ప్రింటర్లను బహుకరించారు. ప్రాథమికోన్నత పాఠశాల గంట్లవెల్లిలో ప్రధానోపాధ్యాయులు ఏ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఇంచార్జ్ సుజాత బారువ సహకారంతో ప్రొజెక్టర్ ప్రింటర్లను సమకూర్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి మనోహర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చాప్టర్ సభ్యులు అరుణకుమారి, నాగయ్య, సుజాత బారువ, సిద్దార్థ బారువ, భాస్కర్ రావు గ్రామస్తులు సిద్దార్థ, లక్ష్మారెడ్డి, బాలరాజ్ అనిల్, ఉపాధ్యాయులు మన్నన్, గౌరీశ్వరి, దేవి ప్రసూన, బ్రహ్మచారి, రాజ్ కుమార్, మల్లయ్య పాల్గొన్నారు.

# విద్యార్థుల కంటి స్క్రీనింగ్ పరీక్షలు



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 ( నిజం చెపుతాం ) : – డాక్టర్ జె.అజయ్ కుమార్ కమీషనర్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ వారి ఆద్వర్యం లో ఆర్.బి.ఎస్. కె. కంటి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని పరిశీలించడానికి 22/2/25 న జిల్లా ఆసుపత్రి కొండాపూర్ ని సందర్శించారు. మా వైద్య సిబ్బంది మరియు విద్యార్థులతో సంభాషించి, మా స్క్రీనింగ్ ప్రక్రియను సమీక్షించారు. మొత్తం రంగారెడ్డి జిల్లా లక్ష్యం స్క్రీనింగ్ 1149 ఉంది శనివారం రోజు వరకు పాఠశాల పిల్లలకు 419 స్క్రీనింగ్‌లు పూర్తయ్యాయి మరియు 215వ శిబిరం పిబ్రవరి 3 వరకు కొనసాగుతుంది అని కొండాపూర్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ అనురాగిణి రెడ్డి తెలియజేశారు. అలాగే రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విశిష్ట సేవలను అందించిన డాక్టర్ లకి, నర్సుల కీ, శానిటరీ వర్కర్ల లకి ఆయా విభాగాలలో పని చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఉత్తమ సేవల అవార్డుల ను అందించారు.

# దుర్గా కంపెనీ మేనేజర్ కి వినతి పత్రం అందజేత



**- కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం పీట్ సెక్రటరీ గోపాల్**

**- కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఫిబ్రవరి 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం మణుగూరు ఓసి టు ఫిట్ సెక్రెటర బి,గోపాల్ ఆధ్వర్యంలో దుర్గ ఓసి టు కంపెనీలో పని చేస్తున్నటువంటి కార్మికులకి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం జీతాలు పెరుగుదల కోసమని కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్ సమక్షంలో దుర్గ కంపెనీ మేనేజర్ కి మెమొరండన ఇవ్వడం జరిగింది అనంతరం కార్మికులతో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలను చర్చించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షుడు రాసూరి శంకర్ వైస్ ప్రెసిడెంట్ వరదల సమ్మయ్య భాష బోయిన రవికుమార్ రామచందర్ మహాలక్ష్మి ఫిట్ సెక్రెటరీ శ్యాం కుమార్ ఓసి టు దుర్గ కంపెనీ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనడం జరిగింది.

# అటవీ ప్రాంతాల్లో వెంటనే తునికాకు మోడెం నరికించాలి

**- పేదలకు ఉపాధి కల్పించాలి..**

**- సి.పి.ఐ.ఎం.ఎల్.మాస్ లైన్.పార్టీ డిమాండ్**




భద్రాచలం ఫిబ్రవరి 22 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జిల్లాలో అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణకు మోడం విస్తృతంగా నరికించాలని 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని. గత బోనస్ బకాయిలు చెల్లించాలని. బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో శనివారం చర్ల రేంజర్ అధికారికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కె .రంగారెడ్డి, జిల్లా నాయకురాలు కె .కల్పన, దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్ సుజాత ,మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య ,సరళ ,లక్ష్మక్క, కృష్ణ,నాగరాజు, రాజశేఖర ,రామ్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి మాట్లాడుతూ. తునికాకు సేకరణ ద్వారా సుమారు 13 లక్షల మంది కి ఉపాధి లభిస్తుందని ఇది ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం తర్వాత ఆదివాసులకు ఇతర పేదలకు రెండో ఆదాయంగా ఉ ంటుందని ఆయన అన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి తునికాకు సజావుగా నడిపించాలని మోడెం నరికించే పనులు చేపట్టాలని రంగారెడ్డి డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# -బహుజన్ సమాజ్ పార్టీలో 15 కుటుంబాలు చేరిక -జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్..





చర్ల పిబ్రవరి(22 నిజం న్యూస్ )చర్ల మండల పరిధిలోని నాయకుల కాలనీ గ్రామానికి చెందిన 15 కుటుంబాలు శనివారం బహుజన్ సమాజ్ పార్టీ తీర్థం పుచ్చు కొన్నారు పార్టీ మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ పార్టీ కండువా కప్పి వారిని సగర్వంగా పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీలోకి నాయకుల కాలనీ గ్రామస్తులు రావడం ఎంతో శుభ పరిణామం అని అంబేద్కర్ మిషనరీ లో భాగస్వామ్యం అవ్వడం అనేది ఈ గ్రామస్తుల చైతన్యానికి నిదర్శనం అని అన్నారు. పార్టీ నిరంతరం ఈ కుటుంబాలకు అండగా ఉ ంటుందని తెలిపారు. బహుజన రాజ్యాధికారానికి ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు ఐక్యమవ్వాలని బహుజన సమాజ్ పార్టీ చేసే ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల కార్యదర్శి నక్క సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఈ.జి.ఎస్ సిబ్బందికి సమీక్షా సమావేశం






**- అన్ని జి.పి లలో ముందస్తు ప్రణాళికలు**

బోనకల్, ఫిబ్రవరి 22 .నిజం చెపుతాం:మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఈ.జి.ఎస్ సిబ్బందికి, సమీక్షా సమావేశం నిర్వహించనైనది. ఈ సమావేశమునందు నర్సరీల నిర్వహణ, ఈజిఎస్ పనులు నిర్వహణ, కూలీలకు వడ దెబ్బ తగలకుండా తగు సదుపాయములు కల్పించుట, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన, శానిటేషన్ పనులు వాటి నిర్వహణ, త్రాగునీటి ఎద్దడి రాకుండా వేసవిలో అన్ని జి.పి లలో ముందస్తు ప్రణాళికలు తయారు చేయుట, స్వచ్చమైన త్రాగు నీరు సరఫరా చేయుట కొరకు ప్రతి రోజూ క్లోరినేషన్ చేసిన నీటిని ప్రజలకు అందించుట, మొదలగు విషయములపై చర్చించి ,కార్యదర్శులకు, ఈ జీ స్ సిబ్బందికి పలు సూచనలు జారీ చేయనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రూరవత్ రమాదేవి, ఎంపీఓ, వి వి ఎస్ శాస్త్రి, ఆర్ డబ్ల్యు ఎ డి ఈ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ ఏ ఈ, ఏ పీ ఓ కృష్ణకుమారి, పాల్గొన్నారు.

# తమిళనాడులో జాతీయ విద్యా విధానం అమలు చేసే ప్రసక్తే లేదు

**- జాతీయ విద్యా విధానాన్ని ప్రతిపాదిస్తున్న కేంద్రం**

**- రూ.10 వేల కోట్లు ఇచ్చినా ఎన్ఈపీని అమలు చేయబోమన్న తమిళనాడు సర్కారు**

**- ఆర్ట్స్, సైన్స్ కాలేజీల్లో చేరాలన్నా నీట్ తరహాలో పరీక్షలు రాయాల్సి ఉంటుందన్న స్టాలిన్**

**విద్యార్థులు చదువుకు దూరమవుతారని ఆందోళన**



కేంద్రం ప్రతిపాదిస్తున్న జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)ని తమిళనాడు తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమిళనాడు సీఎం స్టాలిన్ మాటలే అందుకు నిదర్శనం. కేంద్రం రూ.2 వేల కోట్లు ఇస్తామంటోంది... రూ.10 వేల కోట్లు ఇచ్చినా రాష్ట్రంలో ఎన్ఈపీని అమలు చేసేది లేదని స్టాలిన్ తెగేసి చెప్పారు. ఎన్ ఈపీ ద్వారా హిందీ భాషను బలవంతంగా రుద్దే ప్రయత్నం కనిపిస్తోందని అన్నారు. తాము ఏ భాషకు వ్యతిరేకం కాదని... కానీ విద్యార్థుల భవితవ్యం, సామాజిక న్యాయ వ్యవస్థపై ప్రభావం చూపేలా ఎన్ఈపీ ఉన్నందువల్లే తాము జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని స్టాలిన్ వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇప్పుడు అందే ఆర్థికసాయం ఎన్ఈపీతో సాధ్యం కాదని అన్నారు. ఆర్ట్స్, సైన్స్ కాలేజీల్లో చేరాలన్నా నీట్ తరహాలో పరీక్షలు రాయాల్సి ఉంటుందని విమర్శించారు. ఎన్ఈపీ వస్తే విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం




తల్లాడ ఫిబ్రవరి 22 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పిన్నాక జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం ఉపాధ్యాయులను మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ గుండ్ల నరసింహారావు ఖమ్మం జిల్లా ఇన్చార్జి కోడూరు మంగతాయి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ శీలం లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగినది అదేవిధంగా ఈరోజు చట్టాలు పట్ల హక్కుల పట్ల విద్యార్థిని విద్యార్థులకు ఫోక్సో చట్టం ఆన్లైన్లో మోసాలు బాల వివాహ చట్టం బాల కార్మికుల చట్టం విద్యాహక్కు చట్టం తదితర చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయుటకు అడగగా వెంటనే స్పందించి 24వ తారీఖున అవకాశం ఇచ్చినటువంటి ఉపాధ్యాయులకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞత తెలియజేస్తున్నాను అదేవిధంగా ఈరోజు అంగన్వాడి స్కూల్ లకు వెళ్ళటం కూడా జరిగినది అక్కడ కొన్ని పిల్లల పట్ల వేసవి కాలము వస్తూ ఉ న్నది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగినది ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా సభ్యులు

# కల్లూరు అంకమ్మ తల్లి గుడి ప్రతిష్ట లో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనమల రుక్మిణి



తల్లాడ ఫిబ్రవరి 22 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కల్లూరు యాదవ సంఘం లో అంకమ్మ గుడి ప్రతిష్ట లో పాల్గొని నా హ్యూమన్ రైట్స్ పౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి అదేవిధంగా గత రెండు నెలల నుండి యాదవ కమిటీ సభ్యులు గుడి ప్రతిష్ట పనులు వారి సొంత పనులు మానుకొని దేవాలయం కొరకు పట్టుదలతో అంకమ్మ తల్లి దేవాలయం నిర్మించుకొని గత మూడు రోజుల నుండి దేవాలయ గుడి ప్రతిష్ట కార్యక్రమంలో నిమగ్నులై పూజలతో హెూం హెూమాలతో నిర్దిష్టమైన పూజలు ఈరోజు పూజలు చేస్తూ ఉన్నారు అదేవిధంగా రేపు కూడా హెూమ్ పూజలు నిర్వహిస్తూ వారి యొక్క భక్తి శ్రద్ధలో తో రేపు అన్నదాన కార్యక్రమాలు కూడా చేయనున్నారు ఆ యొక్క యాదవ కమిటీ సభ్యులందరూ ఆ దేవుడు ఎప్పుడు అండదండలు ఉండాలని కోరుకుంటున్నారు ఇట్లు ఎనుముల రుక్మిణి యాదవ్

# డేగల యోగా నందిని ఆత్మహత్య బాధాకరం

**- మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్.**




భద్రాచలం ఫిబ్రవరి 22 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏపీలో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక గ్రామానికి చెందిన యోగానందిని ఫస్ట్ ఇయర్ విద్యార్థి నీ ఖమ్మంలో శ్రీ చైతన్య కాలేజీ లో ఆత్మహత్య చేసుకోవటం బాధాకరం. భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు పట్టణ కమిటీ అధ్యక్షులు చెన్నగా అర్జున్ అధ్యక్షతన జరిగిన మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ ఖమ్మంలో శ్రీ చైతన్య కాలేజ్ గతంలో కూడా ఎన్నో సంఘటనలు జరిగినప్పటికీ కేవలం డబ్బుతోనే పరిష్కరించు కుంటారని ఇలాంటి మరణాలు కేవలం దళిత పిల్లలకు దొరుకుతుందని డేగల యోగానందిని మరణానికి కారణమైన శ్రీ చైతన్య యజమానంపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ కాలేజీలు కేవలం అధికార అండదండల తోనే నడుస్తున్నాయని ఎవరు చనిపోయిన డబ్బుతోనే ముడిపెట్టి ప్రయత్నాలు చేస్తున్నారని ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఉన్న శ్రీ చైతన్య కాలేజీ లన్ని కూడా మూసివేయాలని డబ్బున్న వారికే అధికారులు అండదండలు కూడా ఉంటాయని ఈ సందర్భంగా దాసరి శేఖర్ తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో సినీగిరి చిట్టిబాబు కందుల పాపయ్య దేవరాజు కుమార్ శ్రీను రమేష్ హరి రామకృష్ణ రాము తదితరులు పాల్గొన్న.

# అపోలో ఆసుపత్రిలో హెల్త్ చెకప్ చేయించుకున్న పవన్ కల్యాణ్...



ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ రోజు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అపోలో వైద్య సిబ్బంది పవన్ కు స్కానింగ్, ఇతర పరీక్షలు నిర్వహించారు. రిపోర్ట్స్ పరిశీలించిన వైద్యులు పవన్ కు పలు సూచనలు చేశారు. మరికొన్ని వైద్య పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నెలాఖరున గానీ, మార్చి మొదటి వారంలో గానీ మిగిలిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని పవన్ నిర్ణయించుకన్నారు. ఈ నెల 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు పవన్ కల్యాణ్ హాజరుకానున్నారు.